నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 19, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు




2లో

## మున్సిపల్ విజయాలతో సీఎంను కలిసిన బీర్ల, చామల



# పంటల నమోదుకు ప్రణాళిక

- వాలంటీర్ల నియామకానికి కసరత్తు
- వాలంటీర్ల శిక్షణ అనంతరం పంటల నమోదు
- యువతకు కలగనున్న ఉపాధి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,776 గ్రామ పంచాయతీల్లో నమోదు

2లో

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) : గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. నేలను బట్టి నీటి వనరుల లభ్యత ప్రకారం వివిధ రకాల పంటలు ప్రతి సంవత్సరం రైతులు సాగు చేస్తారు. ఆయకట్టు గ్రామాలలో ఎక్కువ శాతం మంది వరి సాగు చేస్తారు. ఆయకట్టు లేని గ్రామాల్లో కంది, పెసర, వేరుశనగ, పత్తి, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేస్తుం టారు. వ్యవసాయ శాఖ అధికారులు వానా కాలం, యాసంగి సీజన్ల ప్రారంభానికి ముందే పంటల సాగు అంచనాలను రూపొందించి ప్రణాళిక సిద్ధం చేస్తారు. అందుకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేయగా కావలసిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచు తారు. విత్తనాలు, ఎరువుల కొరత ఏర్పడితే ఇబ్బందులు పడకుండా వెంటనే తెప్పించి రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అందజేస్తారు.



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

మట్టి మీద చెమట చిందించి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాత నేడు ఆర్థిక ఇబ్బందులతో కన్నీరు మున్నీరవుతున్నాడు. చిరు పొట్ట దశలో ఉన్న పంటను కాపాడుకునేందుకు అవసరమైన పెట్టుబడులు లేక రైతులు తీవ్ర ఆవేదనలో గడుపుతున్నారు. సకాలంలో సాయం అందకపోవడంతో పంటలు ఎండిపోతాయేమోననే భయంతో రైతు కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. జిల్లాలో ప్రస్తుతం వరిపంటలు చిరు పొట్ట దశలో ఉన్నాయి. ఈ దశలో ఎరువులు, పురుగుమందులు, నీటి నిర్వహణకు పెట్టుబడులు అత్యవసరం. కానీ రైతుల వద్ద నగదు లేకపోవడంతో పంట సంరక్షణ కష్టంగా మారింది. పెట్టుబడి లేక పొలాన్ని చూసుకుంటూ రైతులు నిస్సహాయంగా నిలబడి చూస్తున్న దృశ్యాలు గ్రామాల్లో కనిపిస్తున్నాయి.

### చిరు పొట్టలోనే రైతు కన్నీళ్లు..

# రైతులపై ఏదీ క'రుణ'?

- రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న అన్నదాత
- సాయం అందక అప్పుల ఊబిలో రైతులు
- బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు..
- చేతులెత్తేసిన అన్నదాతలు
- ప్రభుత్వ భరోసానే చివరి ఆశగా మారిన గ్రామీణ జీవితం

2లో

### గోవింద నామస్మరణతో

# మారుమోగిన స్వర్ణగిరి



2లో

- అష్టోత్తర శతకలశాభిషేకం
- చక్రస్నానంతో ఘనంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు
- జీయర్ స్వామివారి మంగళాశాసనాలు
- వేలాదిమంది భక్తులతో కళకళలాడిన క్షేత్రం

యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త): యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచాయి. పదవ రోజు నిర్వహించిన అష్టోత్తర శతకలశాభిషేకం, సుదర్శన చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా ముగిశాయి. గోవింద నామస్మర ణలతో ఆలయ ప్రాంగణం మారుమోగగా, భక్తుల సందోహంతో స్వర్ణగిరి కొండ ప్రాంతం భక్తి తరంగాల్లో తేలింది.

# పంటల నమోదుకు ప్రణాళిక

## వాలంటీర్ల నియామకానికి కసరత్తు

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,776 గ్రామ పంచాయతీల్లో నమోదు**

**వాలంటీర్ల శిక్షణ అనంతరం పంటల నమోదు**

**యువతకు కలగనున్న ఉపాధి**

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) :** గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. నేలను బట్టి నీటి వనరుల లభ్యత ప్రకారం వివిధ రకాల పంటలు ప్రతి సంవత్సరం రైతులు సాగు చేస్తారు. ఆయకట్టు గ్రామాలలో ఎక్కువ శాతం మంది వరి సాగు చేస్తారు. ఆయకట్టు లేని గ్రామాల్లో కంది, పెసర, వేరుశనగ, పత్తి, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేస్తుంటారు. వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం, యాసంగి సీజన్ల ప్రారంభానికి ముందే పంటల సాగు అంచనాలను రూపొందించి ప్రణాళిక సిద్ధం చేస్తారు. అందుకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేయగా కావలసిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతారు. విత్తనాలు, ఎరువుల కొరత ఏర్పడితే ఇబ్బందులు పడకుండా వెంటనే తెప్పించి రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అందజేస్తారు. దీంతో అదునులో రైతులు పంటలు సాగు చేసి అధిక దిగుబడి సాధిస్తున్నారు. ఈ క్రమంలోనే వ్యవసాయ శాఖ పంటల సాగుకు సంబంధించి నమోదు ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. వ్యవసాయ శాఖ అధికారులు వివిధ పనులతో బిజీగా ఉండటంతో పంటల నమోదు ముందుకు సాగడం లేదు. సీజన్ ప్రారంభం కాగానే వ్యవసాయ శాఖ అధికారులు బిజీ అవుతున్నారు. ఎరువులు, విత్తనాల పంపిణీ ఆ తర్వాత రైతులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణ ధాన్యం కొనుగోలు, రైతు భరోసా, రైతు బీమా తదితర పథకాల అమలులో నిమగ్నమవుతున్న వ్యవసాయ శాఖ అధికారులకు పంటల నమోదు ఇబ్బందిగా మారుతుంది. పలు సందర్భాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పంటల నమోదు బాధ్యతల నుంచి తమను తప్పించాలని ఉన్నత అధికారులకు విన్నవించారు. పరిస్థితులను సమీక్షించిన ప్రభుత్వము, వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు పంటల సాకుకు సంబంధించి డిజిటల్ సర్వేకు వాలంటీర్లను నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ అధికారులకు భారం తగ్గింది. వెసులుబాటు కలిగింది. నల్లగొండ జిల్లాలో 33 మండలాలు 869 గ్రామపంచాయతీలు సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామపంచాయతీలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 73 మండలాలు 1,776 గ్రామ పంచాయతీలు



2,255 గ్రామాలు ఉన్నాయి. ఒక్కొక్క గ్రామానికి ఒక వాలంటీర్ను నియమించేందుకు ప్రభుత్వము కసరత్తు చేస్తుంది. స్థానికంగా వ్యవసాయ డిగ్రీ, డిప్లొమా, సైన్స్ గ్రాడ్యుయేట్, ఇతర డిగ్రీలు ఉత్తీర్ణులైన వారిని విధుల్లోకి తీసుకునేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఒకవేళ వీరు అందుబాటులో లేకుంటే ఇంటర్, పదవ తరగతి పూర్తి చేసిన వారిని కూడా సర్వేకు వినియోగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ఎంతోమంది చదువుకున్న యువత ఖాళీగా ఉంటున్నారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఖాళీగా ఉంటున్న యువతీ యువకులకు వాలంటీర్లుగా నియమించవచ్చు. వారు పంటల సాగుకు సంబంధించి డిజిటల్ సర్వే చేస్తారు. వాలంటీర్లను నియమించి శిక్షణ ఇచ్చిన అనంతరం వచ్చే వానాకాలం నుండి పంటల నమోదు ప్రక్రియ ప్రారంభించనున్నారు. ఎంపిక చేసిన వాలంటీర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి మొబైల్ ఫోన్లో పంటల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఎలా నమోదు చేయాలి ఏ ఏ పంటలు నమోదు చేయాలి తదితర అంశాలన్నింటిపై శిక్షణలో వాలంటీర్లకు అవగాహన కల్పిస్తారు. వరి, పత్తి పంటలు విక్రయించాలంటే ముందుగా ఆన్లైన్లో నమోదు చేయాలి. ఈ నేపథ్యంలో సమస్యలు ఏర్పడడంతో ఏఈవోలు చేయకపోవడంతో రైతులు విక్రయించేందుకు వెళ్లగా పంటలు ఆన్లైన్లో చూపకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పంటల నమోదు తో సమస్యలు ఉండవని రైతుల ఇబ్బందులు తొలుగుతాయని పంటల విక్రయానికి మార్గం సులువుగా ఉంటుందని వ్యవసాయ శాఖ సిబ్బంది అంటున్నారు. ప్రతి మండలంలో ఒక మండల వ్యవసాయ శాఖ అధికారి ముగ్గరు నుంచి నలుగురు ఏఈవోలు ఉంటారు. సిబ్బంది తక్కువగా ఉండడంతో వివిధ వ్యవసాయ పనులకు సంబంధించి బిజీగా ఉంటున్న వారికి పంటల నమోదు ఇబ్బందిగా మారుతుంది. ఈ నేపథ్యంలోనే వాలంటీర్లను నియమించి శిక్షణ ఇచ్చిన అనంతరం వచ్చే వానాకాలం నుండి పంటల డిజిటల్ సర్వే చేసి నమోదు చేయనున్నారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

# చిరు పొట్టలోనే రైతు కన్నీళ్లు..

## రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న అన్నదాత

## సాయం అందక అప్పుల ఊబిలో రైతులు

## బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు..

## చేతులెత్తేసిన అన్నదాతలు

## ప్రభుత్వ భరోసానే చివరి ఆశగా మారిన గ్రామీణ జీవితం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మట్టి మీద చెమట చిందించి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాత నేడు ఆర్థిక ఇబ్బందులతో కన్నీరు మున్నీరవుతున్నాడు. చిరు పొట్ట దశలో ఉన్న పంటను కాపాడుకునేందుకు అవసరమైన పెట్టుబడులు లేక రైతులు తీవ్ర ఆవేదనలో గడుపుతున్నారు. సకాలంలో సాయం అందకపోవడంతో పంటలు ఎండిపోతాయేమోనని భయంతో రైతు కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. జిల్లాలో ప్రస్తుతం వరిపంటలు చిరు పొట్ట దశలో ఉన్నాయి. ఈ దశలో ఎరువులు, పురుగుమందులు, నీటి నిర్వహణకు పెట్టుబడులు అత్యవసరం. కానీ రైతుల వద్ద నగదు లేకపోవడంతో పంట సంరక్షణ కష్టంగా మారింది. పెట్టుబడి లేక పొలాన్ని చూసుకుంటూ రైతులు నిస్సహాయంగా నిలబడి చూస్తున్న దృశ్యాలు గ్రామాల్లో కనిపిస్తున్నాయి.

### బ్యాంకుల మెట్లపై ఆశ.. చేతుల్లో నిరాశ..

పంట రుణాల కోసం రైతులు బ్యాంకులను ఆశ్రయిస్తున్నప్పటికీ, పాత బకాయిలు, సాంకేతిక కారణాలు చూపిస్తూ కొత్త రుణాల మంజూరులో ఆలస్యం జరుగుతోంది. దీంతో రైతులు ప్రతిరోజూ బ్యాంకుల చుట్టూ తిరుగుతూ చివరకు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

కొంతమంది రైతులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. నెలకు 3 నుంచి 5 శాతం వరకు వడ్డీ చెల్లించాల్సి రావడంతో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకుపోతున్నారు. అప్పులు తీర్చలేక ఆర్థికంగా కుంగిపోతున్నారు.

### పెరిగిన పెట్టుబడులు,తగ్గిన ఆదాయం..

ఇటీవల ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు గణనీయంగా పెరిగాయి. ఒక ఎకరాకు పెట్టుబడి గతంతో పోలిస్తే రెండింతలు పెరిగింది. కానీ పంటలకు సరైన ధర లభిస్తుందో లేదో అన్న అనిశ్చితి రైతులను మరింత కలవరపెడుతోంది. పంటను కాపాడుకునేందుకు పెట్టుబడులు పెట్టాలా.. లేక అప్పుల భారం తగ్గించాలా అన్న సందిగ్ధంలో రైతులు చిక్కుకున్నారు.

### రైతు భరోసాపైనే అన్నదాత ఆశలు...

ప్రస్తుతం రైతుల ఆశలన్నీ ప్రభుత్వ రైతు భరోసా పథకం పైనే నిలిచాయి. రైతు భరోసా నిధులు సకాలంలో అందితే పంటలకు అవసరమైన పెట్టుబడులు సమకూర్చుకోవచ్చని రైతులు భావిస్తున్నారు. పంటను కాపాడుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాం. రైతు భరోసా డబ్బులు వస్తే కొంత ఊరట లభిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పంటను కాదు, బాధను కోస్తున్న అన్నదాత..

చిరు పొట్టలో ఉన్న పంటను చూసుకుంటూ రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ సాయం అందకపోవడంతో ఆ ఆశలు ఆవేదనగా మారుతున్నాయి. పంట పండితే కుటుంబం బాగుంటుందనే ఆశతో జీవిస్తున్న రైతు, నేడు అప్పుల భారంతో మానసికంగా కుంగిపోతున్నాడు.గ్రామాల్లో రైతు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి. పిల్లల చదువులు, కుటుంబ ఖర్చులు, వ్యవసాయ పెట్టుబడులుకలిపి రైతు జీవితాన్ని భారంగా మార్చాయి.రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని, బ్యాంకులు సులభంగా పంట రుణాలు అందించాలని రైతులు కోరుతున్నారు. లేదంటే పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉండగా యాసంగి పంట కలం ప్రారంభమై ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్న నేటికీ రైతు భరోసా నిధులు అందకుండా పోవడంతో నిత్యం కర్షకులు బ్యాంకుల చుట్టూ చెప్పు లు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. గత వానకాలం సీజన్ లో యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,33,418 ఎకరాలకు గాను రూ.306.46 కోట్ల రైతు భరోసానిధులను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. ఇందులో ఆలేరు నియోజకవర్గం లో 100254 ఎకరాలకు 125.99 కోట్లు ,భోనగిరి నియోజకవర్గంలో 641222 ఎకరాలకు గాను రూ.84.99 కోట్లు, తుంగతుర్తి నియోజకవర్గంలో 20409 ఎకరాలకు గాను రూ.30.01 కోట్లు, మునుగోడు నియోజకవర్గంలో 31873 ఎకరాలకు గాను 41.50 కోట్ల నిధులు, నకిరేకల్ నియోజకవర్గంలో 16760 ఎకరాలకు గాను రూ.23.97 కోట్ల నిధులు గత వాన కాలం సీజన్ లో రైతుల ఖాతాలో జమ జరిగింది .కాగా ప్రస్తుత యాసంగి సీజన్ ప్రారంభమై ముచ్చటగా మూడు నెలలు గడిచిపోయి పంట చేనులన్నీ చిరుపొట్ట దశకు చేరుకొని సేద్యానికి కావలసిన పెట్టుబడులు లభించక పంటచేన్ల ఎదుగుదలకు కావలసిన ఎరువులను వేయలేని దుస్థితి నెలకొనడంతో పంటచేన్ల ఎదుగుదల పూర్తిగా నిలిచిపోయింది.

## గోవింద నామస్మరణతో

# మారుమోగిన స్వర్ణగిరి

**అష్టోత్తర శతకలశాభిషేకం**

**చక్రస్నానంతో ఘనంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు**

**జీయర్ స్వామివారి మంగళాశాసనాలు**

**వేలాదిమంది భక్తులతో కళకళలాడిన క్షేత్రం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త):** బ్రహ్మోత్సవాల చివరి రోజు ఉదయం అర్చకులు వేద మంత్రోచ్ఛారణల నడుమ 108 పవిత్ర కలశాలతో స్వామివారికి అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, వేదఘోషల మధ్య జరిగిన ఈ మహా అభిషేకాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షించి పులకించిపోయారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి మహామంగళహారతి సమర్పించారు. బ్రహ్మోత్సవాల కీలక ఘట్టమైన సుదర్శన చక్రస్నానం జల నారాయణుడి సన్నిధిలో అత్యంత వైభవంగా జరిగింది. అర్చకులు పవిత్ర తీర్థంలో సుదర్శన చక్రానికి శాస్త్రోక్తంగా స్నానోత్సవం నిర్వహించి లోకక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ దివ్య ఘట్టాన్ని దర్శించేందుకు వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామివారు స్వర్ణగిరి క్షేత్రాన్ని సందర్శించి అష్టోత్తర శతకలశాభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు మంగళాశాసనాలు అందజేస్తూ భగవంతుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనా లు, తాగునీరు, క్యూలైన్ వ్యవస్థ, తీర్థప్రసాదాల పంపిణీ వంటి విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీతో స్వర్ణగిరి పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. పది రోజుల పాటు అంకురార్పణ, వాహనసేవలు, కళ్యాణోత్సవం, రథోత్సవం వంటి విశిష్ట కార్యక్రమాలతో కొనసాగిన స్వర్ణగిరి బ్రహ్మోత్సవాలు చక్రస్నానం, మహా పూర్ణాహుతితో దిగ్విజయంగా ముగిశాయి. గోవిందా,గోవిందా నినాదాలతో మారుమోగిన స్వర్ణగిరి క్షేత్రం భక్తి, వైభవం, ఆధ్యాత్మికతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

# మున్సిపల్ విజయాలతో సీఎంను కలిసిన బీర్ల, చామల

**జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులపై వినతి నాయకులను అభినందించిన సీఎం**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయాలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రితో చర్చించారు. జిల్లాలోని భువనగిరి, ఆలేరు, మోత్కూర్, యాదగిరిగుట్ట, పోచంపల్లి, ఇతర మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ స్థానాలను పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుచుకున్న విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసం ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని వివరించారు. ఇక జనగామ మున్సిపాలిటీ బాధ్యతలను పార్టీ తరఫున సమర్థంగా నిర్వహించి, చైర్పర్సన్ ఎన్నికను విజయవంతంగా పూర్తి చేసిన విషయాన్ని కూడా ముఖ్యమంత్రికి తెలియజేశారు. జనగామను రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని బీర్ల అయిలయ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్య పనులను ప్రాధాన్యతగా చేపట్టాల్సిన అవసరం ఉందని వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి ఘన విజయం సాధించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీర్ల అయిలయ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి ల ను అభినందించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిధులు, ప్రాజెక్టులు అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ భేటీ జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, మున్సిపాలిటీల అభివృద్ధికి మరింత ఊతం లభించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# 1కోటి 16లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు పంపిణి.

దేవరకొండ, పిబ్రవరి 18, ప్రభాత వార్త :



దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు వస్తాయని ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితోపాటు అధిక ఖర్చు మూలంగా రైతు



నష్టపోతున్నారని తెలిపారు.కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు.ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా దేవరకొండ డివిజన్ కి 1759 పనిముట్లు గాను 1కోటి 16 లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తారని అన్నారు.అదేవిధంగా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున గ్రామానికి ఒక్క వాలంటరీ నియమించాలని ప్రభుత్వం యోచిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ.డి.ఏ శ్రీలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,యం.ఏ.ఓ.లు రవి కుమార్, రహేన, లక్పతి, యాదగిరి, రాజు, శ్రావణ కుమారి, రావుల పాండు, డిప్యూటీ చైర్మన్ జువేరియా తబస్సుం,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,పిఏసిస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మరుపాకల అరుణ సురేష్ గౌడ్,కౌన్సిలర్లు హన్మంత్ సాయిచంద్ర గౌడ్, అజయ్ , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు



దేవరకొండ పిబ్రవరి 18 ప్రభాత వార్త :

దేవరకొండ మండలంలోని ముదిగొండ కమలాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా వర్ధిల్లాలని వీరభద్ర స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతూ సమాజంలోని ప్రతి వర్గానికీ ప్రయోజనం చేకూరాలని, ప్రజా ప్రభుత్వంపై స్వామివారి కరుణాకటాక్షాలు నిలవాలని ఆకాంక్షించారు.దేవరకొండ ప్రజలందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, సమృద్ధిని నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



## నరకయాతన పడుతున్న నర్సింగ్ భట్ల ప్రజలు

**నల్గొండ రూరల్ ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటిగా నల్గొండ మండలంలోని నర్సింగ్ భట్ల రోడ్డు శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు దాటు తున్న రోడ్డు నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని బిజెపి నాయకుల చామకూరి మహేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. రోడ్డు పేరు చెప్పి పంచాయతీ నుండి పార్లమెంటు ఎన్నికల వరకు ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ రోడ్డు నిర్మాణం తొందరగా చేయకపోవడంతో ప్రజలు నిత్యం ప్రమాదాలు జరగడంతో పాటు దుమ్ము, ధూళితో నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు, రాజకీయ నేతలు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజల ప్రాణాలను కష్టాలను తొలగించాలని కోరారు. ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజా క్షేత్రంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT**
**AT: JADCHERLA**
**I.A No. 220 of 2023**
**in**
**I.A No. 94 of 2022**
**in**
**OS. No 283 of 2022**

**Between:**
R. Anil Kumar
**...Petitioner/Petitioner/Plaintiff**
**And**
Mohd. Ameeruddin and others
**Respondents/Respondents/Defendants**
To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

**NOTICE**

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

**"By order of the court"**
**Sd/-M/s TEKULA MAHESHWAR RAO**
**ADVOCATES**
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
**Mob: 9246288929**
COUNSEL FOR THE PLAINTIFF

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT**
**AT: JADCHERLA**
**I.A No. 214 of 2023**
**in**
**I.A No. 88 of 2022**
**in**
**OS. No 277 of 2022**

**Between:**
R. Anil Kumar
**Petitioner/Petitioner/Plaintiff**
**And**
Mohd. Ameeruddin and others
**.... Respondents/Respondents/Defendants**
To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

**NOTICE**

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

**"By order of the court"**
**Sd/-M/s TEKULA MAHESHWAR RAO**
**ADVOCATES**
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
**Mob: 9246288929**
COUNSEL FOR THE PLAINTIFF

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT**
**AT: JADCHERLA**
**I.A No. 215 of 2023**
**in**
**I.A No. 89 of 2022**
**in**
**OS. No 278 of 2022**

**Between:**
R. Anil Kumar
**...Petitioner/Petitioner/Plaintiff**
**And**
Mohd. Ameeruddin and others
**... Respondents/Respondents/Defendants**
To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

**NOTICE**

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

**"By order of the court"**
**Sd/-M/s TEKULA MAHESHWAR RAO**
**ADVOCATES**
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
**Mob: 9246288929**
COUNSEL FOR THE PLAINTIFF

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT**
**AT: JADCHERLA**
**1.A No. 216 of 2023**
**in I.A No. 90 of 2022**
**in**
**OS. No 279 of 2022**

**Between:**
R. Anil Kumar
**...Petitioner/Petitioner/Plaintiff**
**And**
Mohd. Ameeruddin and others
**Respondents/Respondents/Defendants**
To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

**NOTICE**

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

**"By order of the court"**
**Sd/-M/s TEKULA MAHESHWAR RAO**
**ADVOCATES**
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
**Mob: 9246288929**
COUNSEL FOR THE PLAINTIFF

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT**
**AT: JADCHERLA**
**I.A No. 217 of 2023**
**in**
**I.A No. 91 of 2022**
**in**
**OS. No 280 of 2022**

**Between:**
R. Anil Kumar
**...Petitioner/Petitioner/Plaintiff**
**And**
Mohd. Ameeruddin and others
**Respondents/Respondents/Defendants**
**NOTICE**
To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

**NOTICE**

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

**"By order of the court"**
**Sd/-M/s TEKULA MAHESHWAR RAO**
**ADVOCATES**
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
**Mob: 9246288929**
COUNSEL FOR THE PLAINTIFF

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT**
**AT: JADCHERLA**
**I.A No. 218 of 2023**
**in**
**I.A No. 92 of 2022**
**in**
**OS. No 281 of 2022**

**Between:**
R. Anil Kumar
**...Petitioner/Petitioner/Plaintiff**
**And**
Mohd. Ameeruddin and others
**.... Respondents/Respondents/Defendants**
To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

**NOTICE**

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

**"By order of the court"**
**Sd/-M/s TEKULA MAHESHWAR RAO**
**ADVOCATES**
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
**Mob: 9246288929**
COUNSEL FOR THE PLAINTIFF

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT**
**AT: JADCHERLA**
**I.A No. 219 of 2023**
**in**
**I.A No. 93 of 2022**
**in**
**OS. No 282 of 2022**

**Between:**
R. Anil Kumar
**...Petitioner/Petitioner/Plaintiff**
**And**
Mohd. Ameeruddin and others
**Respondents/Respondents/Defendants**
To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

**NOTICE**

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

**"By order of the court"**
**Sd/-M/s TEKULA MAHESHWAR RAO**
**ADVOCATES**
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
**Mob: 9246288929**
COUNSEL FOR THE PLAINTIFF

## యూరియా పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**మునగాల, ఫిబ్రవరి18, ప్రభాతవార్త :**



ప్రస్తుత రబీ సీజన్ వరి సేద్యానికి రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, యాప్ లేకుండా యూరియా సరఫరా చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ అన్నారు, బుధవారం యూరియా పంపిణీ కేంద్రం వద్ద ఆయన రైతులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ వాడకం పై ఎలాంటి అవగాహన లేని రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కావాలని యాప్ ద్వార యూరియా బుకింగ్ చేసుకోవాలని నిబంధన తీసుకొచ్చిందని అన్నారు.పట్టాదారు పాసు పుస్తకం ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకుని యూరియా కట్టలు పొందేందుకు అవకాశం ఇచ్చిందని, క్షేత్రస్థాయిలో పలు భూవివాదాల్లో పట్టాలు కానీ రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ప్రభుత్వ భూములకు, అసైన్డ్, పోరంబోకు, చెరువు శిఖరం, దేవాలయ, బంజరాయి, అటవీ భూముల సాగు చేస్తున్న రైతులకు యాప్ ద్వారా యూరియా కట్టలు పొందే అవకాశం లేకుండా పోయిందనిఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే యూరియా కట్టల పంపిణీకి యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే విధానాన్ని ఎత్తివేసి, వరి సాగు చేస్తున్న రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు, యూరియా పంపిణీలోప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన యాప్ విధానంతో యూరియా కట్టలు అందక పొలంలో పనుల లో ఉండాల్సిన రైతులు సొసైటీ కార్యాలయాలు చుట్టూ యూరియా పంపిణీ కేంద్రాల చుట్టూ తిరగవలసి వస్తుందన్నారు, యూరియా బుక్ చేసుకునే రైతులకుస్మార్ట్ ఫోన్ యాప్ లో యూరియా స్టాక్ చూపిస్తూ క్షణాలలో నో స్టాక్ ఎర్రర్ అని పడుతూ తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు యూరియా పంపిణీ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు పూర్తిగా భిన్నంగా ఉందని , ప్రభుత్వం పునరఆలోచన చేసి యూరియా పంపిణీకి యాప్ నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలన్నారు. రాష్ట్ర రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు,

## ప్రమాదవశాత్తు కాలువలో పడి ఒకరు మృతి

**మునగాల ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



:ప్రమాదవశాత్తు కాలువల పడి ఒకరు మృతి చెందిన సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన మామిడి వెంకటేష్ (30)ప్రమాదవశాత్తు నాగార్జునసాగర్ ఎడమ కాలువలో జారిపడి నడిగూడెం మండల పరిధిలోని కాగితరామచంద్రపురం గ్రామంలోని కా లువ లో శవమై మృతదేహం లభించింది. రెండు రోజులుగా కుటుంబ సభ్యులు గ్రామస్తులు గాలింపులు జరపడం తో బుధవారం మృతదేహం లభించినట్లు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## ఎన్నికల హామీల అమలులో సర్పంచ్

**మునగాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని నరసింహుల గూడెం గ్రామ సర్పంచ్ ఎన్నికల హామీలు అమలు నెరవేర్చడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో కొన్నాళ్ళు గా ముత్యాలమ్మ బావి డొంక కు రహదారికి ఇరువైపులా కంప చెట్లు, వాగు ఉండడంతో అటువైపు వెళ్ళే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిక ల సమయం లో ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య లు డొంక రహదారిని తన స్వంత నిధులతో మరమ్మతులు చేపట్టారు. గ్రామ అభివృద్ధిలో ముందు ఉండటం పట్ల సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు . గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టడంలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సర్పంచ్ కొంచెం ఇందిరా నరసయ్య తెలిపారు. మండలంలోని నరసింహుల గూడెం గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు .ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ సీతారాములు, వార్డు సభ్యులు, రైతులు గ్రామస్థులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో అన్నప్రసాద వితరణ

**అనంతగిరి ఫిబ్రవరి 18 ప్రభాత వార్త:**



మండల కేంద్రంల శబరిమల శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో అన్న ప్రసాద వితరణ ఆరో వారం విజయవంతంగా కొనసాగింది.సంక్రాంతి పండగ పురస్కరించుకొని ప్రతి బుధవారం అయ్యప్ప సన్నిధిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. బుధవారం కోదాడ కు చెందిన కందుల రామ్ అఖిల్,(శావ్య అన్న ప్రసాద వితరణకు దాతలుగా నిలిచారని అన్నారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి వారం నిత్యాన్నదానానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అయ్యప్ప ఆలయంలో అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ,దాతల సహకారంతో నిర్వహిస్తానమని అన్నారు.అన్న ప్రసాద ప్రాంగణం వద్ద సాంప్రదాయ పద్ధతిలో శుచిగా వంటలు చేసి వడ్డిస్తారని చెప్పారు.అన్నదాన కార్యక్రమానికి దాతలు విరాళాలు అందించి,అన్న ప్రసాద వితరణకు బాధ్యత వహిస్తారని,ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి నిష్టలను పాటిస్తూ,భక్తిశ్రద్ధలతో ఈ సేవను చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో అరవపల్లి సత్యనారాయణ,గజిని ప్రసాద్,యత్తపు యశ్వంత్,ఒరుగంటి రమేష్,కక్కిరేణి ప్రభాకర్,సంఘబోయిన ఉపేందర్,గరిడేపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ అభినందనీయం

**కోదాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**



పట్టణంలోని ఆజాద్ నగర్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్థానిక మాతృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. విగ్రహ ఆవిష్కరణ గావించిన మున్సిపల్ చైర్మన్ కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావులు మాట్లాడుతూ విద్యా దేవత అయిన సరస్వతి దేవి విగ్రహన్ని పాఠశాలలో ప్రతిష్ఠించడం విద్యార్థుల్లో క్రమశిక్షణ, జ్ఞాన సముపార్జన పట్ల ఆసక్తిని పెంచుతుందన్నారు. ఇలాంటి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాతృదేవోభవ ఛారిటబుల్ సొసైటీ సభ్యులను, విగ్రహ దాత దేవరశెట్టి సొమ్మమ్మ జ్ఞాపకార్థం కుమారుడు దేవరశెట్టి లక్ష్మి నారాయణ , పుష్పవతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ స్వప్న, ఆర్యవైశ్య పెద్దలు పైడిమర్రి వెంకటనారాయణ, ట్రస్ట్ అధ్యక్షులు పబ్బా గీతాదేవి వెంకటేశ్వర్లు,సెక్రటరీ ఒరుగంటి రమా వెంకటేశ్వర్లు,కోశాధికారి యాద రాణి శ్రీనివాసరావు,బొగ్గారాపు రేఖ రామ్మూర్తి,మంజుల, ఆంజనేయులు, యాద శ్రీనివాసరావు,ఒరుగంటి దీపిక,ధనలక్ష్మి, సంధ్య, సతీష్ పాల్గొన్నారు.

## సిఎం కప్ కు ఎంపికైన కిట్స్ విద్యార్థినులు



**కోదాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు కరాటే లో రాష్ట్ర స్థాయి సిఎం కప్ కు ఎంపిక అయినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ బుధవారం తెలిపారు. సూర్యాపేట లో నిర్వహించిన కరాటే ఛాంపియన్షిప్ పోటీలో సీనియర్ విభాగంలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న ఎం. వైభవి బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి లో సిఎం కప్ కు ఎంపిక అయ్యినట్టు, జూనియర్ స్థాయి లో డిప్లొమా రెండవ సంవత్సరం చదువుతున్న దీపిక బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి లో సిఎం కప్ కు ఎంపిక అయ్యినట్టు తెలిపారు. జూనియర్ విభాగం లో జె. రవళి, ఎం. అంజలి, దీపిక వెండి పతకాలు సాధించినట్టు తెలిపారు. కరాటే ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి లో సిఎం కప్ కి ఎంపికయిన విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, అధ్యాపకులు, కరాటే శిక్షకులు మాధవి లత లు అభినందించారు.




## మెరుగైన ఫలితాలు సాధించాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



స్థానిక ఎమ్మార్సీ భవనంలో బుధవారం 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధి కారి ఉపేందర్ రావు మాట్లా డుతూ ఈ విద్యా సంవత్సరం మెరుగైన ఫలితాలను సాధించాలని కోరారు. సిలబస్ పూర్తి కావడంతో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జరపాలని సూచించారు. ఈ సంవత్సరం నవంబర్ నుండి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి పాఠశాలలో నూరు శాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తహసిల్దార్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మండలాన్ని 10వ తరగతి ఫలితాల్లో అగ్ర భాగాన నిలపాలన్నారు. గత విద్యా సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరం కూడా మంచి ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలు, ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు తదితర అంశాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

:నేటినుండి మండలంలో రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మల్సూర్ తెలిపారు. పట్టాదా రు పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకునేలా కృషి చేయాలన్నారు. రిజిస్ట్రీ నమోదు తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ పథకాలు పొందవచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల సహాయానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి అని పేర్కొన్నారు. రైతు వివరాలు నమోదు చేయడంతో పారదర్శకత పెరుగుతుందన్నారు. భీమా సబ్సిడీలు రుణాలు ప్రభుత్వ పథకాలు తొందరగా అందుతాయి అన్నారు. స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయి అన్నారు. రైతులందరూ మండలంలో నేటి నుండి నిర్వహించే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి కోరారు. ఆయా గ్రామాలలో ఏఈవోలు వద్ద లేదా మీసేవ కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని ఆధార్ కార్డు తో పాటు ఫోన్ నెంబర్ ఆధార్ కు లింకు అయి ఉండాలని అన్నారు.

## సంతాపం తెలిపిన సిపిఎం నాయకులు

**నడిగూడెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

:మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కాసాని వీరస్వామి మృతి చెందడంతో ఆ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేశారన్నారు. ఆయన మృతి తీరనిలోటు అని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొరట్ల శ్రీనివాస్, బొడ్డు వెంకటనారాయణ, ముసుకు వీరస్వామి, మండవ సైదులు, మండవ పాపయ్య, తుమ్మల వెంకటేశ్వర్లు, బొడ్డు నగేష్, కాసాని నాగయ్య మండల కమిటీ సభ్యులు, శాఖ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## 19న ఉచిత కంటి వైద్య శిబిరం

**నడిగూడెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

త్రిపురవరం గ్రామంలో ఈ నెల 19న కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్టు అండ్ లైన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రవీణ రాజశేఖర్ తెలిపారు. మెగా ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు కళ్ళు కనిపించని వృద్ధులు కనుగొడ్డు పొర ఏర్పడినవారు ఉచిత ఆపరేషన్కు అర్హులన్నారు. కళ్ళజోడు సబ్సిడీ ధరకు 250 రూపాయలకు మాత్రమే అందజేయన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 2502. మిలియన్ యూనిట్లతో.రికార్డు స్థాయిలో జెన్కో విద్యుత్ ఉత్పత్తి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18

విద్యుత్ ఉత్పత్తి కొత్త రికార్డును నమోదుచేసింది.నాగార్జునసాగర్!!టి.జి జెన్కో (టి.జి జెన్కో )!!మంగళవారం ఏకంగా గత 22 సంవత్సరాల చరిత్రలో మొట్టమొదటిసారిగా 2502 మిలియన్ యూనిట్ల. మేఘ వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు, ఇది సంస్థ చరిత్రలోనే అతిపెద్ద స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి నమోదైంది.!!రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్!!పెరుగుతున్న నేపథ్యంలో, టి.జి జెన్కో అధిక స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసి కొత్త రికార్డును నెలకొల్పింది.తెలంగాణ రాష్ట్రం లో రికార్డ్ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేయడం గమనార్హం.నాగార్జున సాగర్ జల విద్యుత్ కేంద్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరిగింది. సంవత్సరకాలానికి పెట్టుకున్న టార్గెట్‌ను కేవలం కేవలం 2025 – 26 సంవత్సరానికి 1450 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకోగా...ఈ క్రమంలోనే ఆరు నెలల వ్యవధిలోనే 1,450 మిలియన్ యూనిట్ల లక్ష్యానికి చేరుకుంది. జల విద్యుత్ కేంద్రంలోని 7వ యూనిట్ కంటిన్యూగా 104 రోజుల పాటు నడుస్తూ ఫైనాన్సియల్ ఇయర్ లో మరో 6నెలల్లో 2237 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసి జెన్కో లక్ష్యాన్ని మించి గత 22 సంవత్సరాల చరిత్రలో మొట్టమొదటిసారిగా



2502 మిలియన్ యూనిట్లను చేరుకొని టీజీ జెన్కో రికార్డును నెలకొల్పింది.టార్గెట్‌ను మించి విద్యుత్ ఉత్పత్తి చేరుకోవడంతో ఇంజినీర్లు జెన్కో ఆఫీస్‌లో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఇంజనీర్లు, సిబ్బందిని సాగర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజినీర్ మంగేశ్ నాయక్ అభినందించారు.టి.జి జెన్కో చరిత్రలో సువర్ణ అధ్యాయంఈ ఘన విజయంపై టి.జి జెన్కో నాగార్జునసాగర్ సి.ఈ మంగేష్ స్పందిస్తూ,గత 22 సంవత్సరాల తరువాత సంస్థ చరిత్రలో సువర్ణ అధ్యాయం అని అభివర్ణించారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందని, రాబోయే రోజుల్లో మరింత అధిక సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తిని మెరుగుపరిచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అత్యధిక విద్యుత్ ఉత్పత్తి సాధించిన టి.జి జెన్కో, భవిష్యత్తులో మరిన్ని నూతన పరిజ్ఞానాలను అందిపుచ్చుకుని, నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి చేయనున్నది.




## విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన జిల్లా స్థాయి బృందం

పెద్దవూర ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలమ గూడెం ప్రాథమిక పాఠశాలలో జిల్లాస్థాయి పరిశీలన బృందం సందర్శించి పాఠశాలలో ప్రేయర్ జరిగిన విధానం, మధ్యాహ్న భోజనం పూర్తయినంతవరకు వివిధ అంశాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. తరగతి వారిగా విద్యార్థుల యొక్క వివిధ సబ్జెక్టుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల నోటు పుస్తకాలు టెక్స్ బుక్స్ ను వర్క్ షీట్లను పరిశీలించారు. ఎంపీపీ ఎస్ పెద్దవూర పాఠశాలను మధ్యాహ్న భోజన అనంతరం సందర్శించారు. అన్ని తరగతులను పరిశీలించి తరగతి బోధనను పరిశీలించారు. తగనంతరం విద్యార్థుల రీడింగ్ స్కిల్ ను, రైటింగ్ స్కిన్ పరిశీలించి, చివరగా ఉపాధ్యాయ బృందంతో సమీక్ష నిర్వహించి, తగు సూచనలు సలహాలు ఇచ్చారు. పాఠశాలలోని సివిల్ వర్క్ కు సంబంధించిన విషయాలు బాలబాలికల మరుగుదొడ్ల సౌకర్యాలు విషయాలు, విద్యార్థుల ఫర్నిచర్ ల్యాబ్, గ్రంథాలయం, వంటగది నిర్వహణ, ఆటపాటల కార్యక్రమాలు నిర్వహణ, అంటి అంశాలను పరిశీలించారు. ఈ పరిశీలన బృందంలో నోడల్ ఆఫీసర్ శ్రీ వి వెంకట్రావు నాయక్ బృంద సభ్యులు ఇరుమా ది పాపి రెడ్డి పాల్గొన్నారు. సమీక్ష సమావేశానికి మండల విద్యాధికారి తరి రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. సిఆర్పి వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణ, ఉపాధ్యాయులు నరేందర్, బ్యూలా, చంద్రమోళి మహేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు శివాలయంలో అగ్నిగుండాలు



హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:

అనుముల మండలం పేరూరు గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడు రోజులపాటు నిర్వహించే జాతర మహోత్సవంలో బుధవారం అశ్వ వాహన సేవ, అగ్నిగుండాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గ్రామ ప్రదక్షణ, దీపోత్సవం, నిత్యహోమం, గ్రామ బలిహరణ, కుట్నోత్సవం, వసంతోత్సవం, శేష వాహన, పూర్ణాహుతి, ద్వాదశ ప్రదక్షి ణ, కలశ ఉద్య సన, తీర్థప్రసాదాల వియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో స్వామివారి అశ్వవాహన సేవా కార్యక్రమాన్ని డప్పు వాయిద్యాలు నడుమ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రీక్యల కొండారెడ్డి, ధర్మకర్తలు చెన్నబోయిన శ్రీనివాస్, దుండిగళ్ళ పెద్ద నరసింహ, ఎడవల్లి సునీత రాంబాబు, జానపాటి వెంకన్న, కొండోజు సైదాచారి, ఆంబోతు పాండు నాయక్, కొండూరు శోభన్ బాబు, రామకృష్ణారెడ్డి, అర్చకులు గంగాపురం రాకేష్ శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో మట్టిని పోయించిన మున్సిపాలిటీ వైస్ చైర్మన్

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:



హాలియా మున్సిపాలిటీ ఒకటో వార్డులోని బొడ్రాయి బజార్ మెయిన్ రోడ్డు కంకర తేలి వాహనదారులకు, పాదాచార్లకు ఇబ్బందులు కలుగుతున్నాయని విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ తన సొంత నిధులతో మట్టిని పోయించి రోడ్డు మరమత్తులను చేయించారు. ఈ సందర్భంగా సమస్యను తెలుసుకొని వెంటనే పరిష్కరించిన కౌన్సిలర్ వనితీరును వార్డు ప్రజలు పలువురు ,అభినందనలు తెలియజేస్తున్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త):

మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు వస్రాం తండాలో ఆ వార్డు కౌన్సిలర్ ధరావత్ విజయ చక్రు నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి ఉత్సవాలను, బోగ్ భండార్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, బంజారా సాంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.అహింసావాదం, నిజాయితీ, ప్రకృతి ఆరాధనను బోధిస్తూ బంజారాల అభ్యున్నతికి, మూఢనమ్మకాలను తొలగించడానికి జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. అభివృద్ధిలో మరింత పురోగతి సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు చంద్రశేఖర్, లాలు నాయక్, సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం నాయక్,జిల్లా కార్యదర్శి సేవ్య నాయక్, సైదా నాయక్,శివ, వినోద్, భాను, బలరాం, హుస్సేన్, దారాసింగ్, తరుణ్, నగేష్, పవన్, మున్నా, హరిప్రసాద్, కృష్ణ, తుకారాం, లింగా తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికావద్దు

పెద్దవూర ఫిబ్రవరి 18 ప్రభాత వార్త




విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కావద్దని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సైన్స్ అండ్ మ్యాధ్ వేషన్ మోటివేషన్ స్పీకర్ శ్రవణ్ కుమార్, జిల్లా సైన్స్ ఆఫీస ర్ వనం లక్ష్మీ మపతి విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు పరీక్షల సమీపిస్తున్న కొద్ది విద్యార్థులు భయా ందోళన కలగడం సహజమని, చదవాల్సిన విషయాలను ప్రణాళిక బద్ధంగా విభజించుకొని పరీక్షలకు సిద్ధమైతే ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి, సీనియర్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్ఎస్ కౌన్సిలర్

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:

హాలియా మున్సిపాలిటీ నాలుగో వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ గా గెలుపొందిన కడమంచి ప్రమీల శ్రీనివాస్ బుధవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీనివాస్ ను శాలువాలతో సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## హాలియా మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లను



## సన్మానించిన కూరగాయల అసోసియేషన్

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:

హాలియా మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లుగా ఎన్నికైన చింతల చంద్రారెడ్డి, గౌనీ రాజ రమేష్ యాదవ్ లను హాలియా మున్సిపాలిటీ అన్నపూర్ణ కూరగాయల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎండి మైబూబ్ ఖాన్, ఉపాధ్యక్షులు రేపాల నాగయ్య, వివిధ

# మర్రిగూడలో అక్రమ కోళ్ల ఫారాల నిర్మాణాలపై ఆగ్రహం

**మర్రిగూడ ఫిబ్రవరి 18 ప్రభాతవా**

ద్తామెర భీమనపల్లి గ్రామ శివారులో అక్రమంగా చేపడుతున్న కోళ్ల పారాల షెడ్ నిర్మాణాలపై గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 581వ సర్వే నంబరులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కోళ్ల పారాలను నిర్మించడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని మాజీ ఎంపీటీసీ, విద్యార్థి నాయకుడు సిలివేరు విష్ణు ఆరోపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోళ్ల పారాల కారణంగా ఈగలు, దోమలు అధికంగా పెరిగి గ్రామ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. దుర్వాసనతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, భవిష్యత్తులో గ్రామం వలస వెళ్లే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కోళ్ల పారాల వల్ల సమీప రైతులు వ్యవసాయం



చేసుకోవడం కష్టంగా మారిందని, పశువుల పాకల్లో ఉన్న పశువులు కూడా ఈగలు, దోమల కారణంగా అనారోగ్యానికి గురవుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ఈ అక్రమ నిర్మాణాలను గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి హానికరమైన కోళ్ల పారాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని, ఇప్పటికే చేపట్టిన నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని కోరారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలు ఐక్యంగా నిలిచి ఈ సమస్య పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కోళ్ల పారాలను తొలగించేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు సభ్యుడు పెంబళ్ల శేఖర్, 6వ వార్డు సభ్యుడు ఐతరాజు రమేష్, 7వ వార్డు సభ్యుడు సిరగోని సుమతి రవి యాదవ్, 9వ వార్డు సభ్యుడు నడిమింటి రాజేశ్వరి రవి, 11వ వార్డు సభ్యుడు అంబళ్ల భవాని రవి గౌడ్‌తో పాటు గోరిగే రమేష్, మునుగాల నాగిరెడ్డి, గొడ్డటి నర్సింహా, కాకులవరం జన్నారెడ్డి, మిడిపల్లి సత్తయ్య, కర్నాటి వీరేష్ గౌడ్, కన్నెగోని యాదయ్య, బోడ వెంకటయ్య గౌడ్, సిరికొండ వెంకటయ్య, తుప్పల శివ, కర్నాటి శివ గౌడ్, సిరగోని వెంకటయ్య, రాములు, సిరగోని శంకర్, సిరికొండ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# .ప్రతి ఇంటికి చేరుతున్న సంక్షేమం: ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:**

ఇండ్లు లేని నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ప్రారంభించిందని, ఇది అత్యంత సంతోషకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. బుధవారం చింతపల్లి మండలంలోని ధైర్యపురితండా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితినిదృష్టిలో పెట్టుకొని 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఆ బిల్లులను ప్రతి నెలా ఆర్థికశాఖ విద్యుత్‌శాఖకు చెల్లిస్తోందని తెలిపారు. తెలంగాణ ప్రజానీకం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో పేదలకు రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం ఇచ్చేవారని, ఇప్పుడు పేదలు కూడా సన్న బియ్యంతో గౌరవంగా భోజనం చేయాలనే



ఉద్దేశంతో సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. రాష్ట్రంలోని 96లక్షల కుటుంబాలకు ఏకధాటిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ప్రపంచంతో పోటీపడే రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అనంతరం చింతపల్లి మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని, గాసిరాంతండాలో హైమాక్స లైట్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, గడియ గౌరవం పిఎసిఎస్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, జి, రఘునాథ్ రెడ్డి, ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ విజయలక్ష్మి ్మ, మండల వ్యవసాయశాఖ అధికారిణి శ్రవణ కుమారి, చింతపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, స్థానిక సర్పంచ్ శ్వేతా శ్రీనివాస్, మల్లారెడ్డిపల్లి సర్పంచ్ నల్ల సునీత రఘుమారెడ్డి, ఉప్పరపల్లి సర్పంచ్ మెండే వెంకటయ్యయాదవ్, వింజమూర్ సర్పంచ్ యాచారం యాదగిరిగౌడ్, ప్రశాంత పూరి సర్పంచ్, కేతావత్ శ్రీను నాయక్, పోలపల్లి రాంనగర్ సర్పంచ్ దొంతగోని యాదమ్మ, తక్కలపల్లి సర్పంచ్ మేడపు జంగయ్య, కిష్టరాయన్‌పల్లి సర్పంచ్ గొడ్డటి సంతోష రమేష్, వరకాల సర్పంచ్ కురుమేటి పుష్పలత, నసర్లపల్లి సర్పంచ్ పంబలి మాలతి వెంకటయ్య, లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, ముచ్చర్ల యాదగిరి, కాయ తితేందర్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, ఎల్లంకి కిషన్, ఎండి సిద్ధిక్ బాబా, ఎలిమినేటి నరసింహ, పిఎసిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం





**చండూరు్. ఫిబ్రవరి18, ప్రభాతవార్త:**

చండూరు మొదటి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంను బుధవారం నిర్వహించారు. సమావేశంలో భాగంగా ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనులపై చర్చించారు. అలాగే రూ. 15కోట్ల ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి సమగ్రంగా సమీక్షి ంచారు. ప్రజలకు అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టులను త్వరితగతిన ప్రారంభించే విధంగా కార్యాచరణ చేపట్టాలని కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా, పట్టణంలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రములో చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమీషనర్ ఎల్. మల్లేశం, కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, భుషిపాక వాసు, సామ సుజాత యాదవరెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, వార్డ్ ఆఫీసర్ సాయిరామ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డి టి పేరిట అక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు

**చండూరు. ఫిబ్రవరి18, ప్రభాతవార్త:**



.కొందరు వ్యక్తులు తన పేరిట అక్రమాలకు పాల్పడుతున్నారని అటువంటి విషయాలపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని పౌర సరఫరాలశాఖ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తులు సివిల్ సప్లైస్ డిటిని అంటూ పెట్రోల్ బంకుల్లో అక్రమాలకు పాల్పడుతున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. పెట్రోల్ బంక్‌ల వారు ఇటువంటి విషయాలపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని రఘునందన్ తెలిపారు.

## విద్యార్థులు ప్రణాళికతో చదివి లక్ష్యం చేరుకోవాలి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:**

విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని , ప్రణాళికతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంఈఓ రమావత్ నాగేశ్వరరావు అన్నారు, బధవారం కొండమల్లేపల్లి, చింతకుంట్ల జెడ్పీ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు శ్రీక్రాంతి డిగ్రీ, జూనియర్ కళాశాలవారు ఆల్ ఇన్‌వన్ బిట్ బ్యాంకు పుస్తకాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే విజయం సాధిస్తారని అన్నారు. ప్రణాళికాబద్ధంగా చదువి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, యాదగిరి, సరస్వతి చింతకుంట్ల పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, లింగయ్య శ్రీకాంత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ల అశోక్, ఏవోఎర్ర మాధ గోవర్ధన్‌రెడ్డి అధ్యాపకులుచిన్నానాయక్, నాగయ్య, శేఖర్ పాల్గొన్నారు.




## సరంపేటలో సంఘబంధ భవనం నిర్మాణానికి శ్రీకారం

**మర్రిగూడ , ఫిబ్రవరి 18: ప్రభాతవార్త**



గ్రామాభివృద్ధి దిశగా సరంపేట గ్రామంలో సంఘబంధ భవనం నిర్మాణ పనులకు శుభారంభం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గారంటీ యాక్ట్ ) నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ నక్క రాములమ్మ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకట్, ఏఈ హరీష్, కార్యదర్శి రాకేష్, వార్డు సభ్యులు కత్తుల శివరాణి వెంకటేష్, నక్క వెంకటేష్, పసుపుల కవిత నరేష్, సంఘబంధం అధ్యక్షురాలు పోకల ప్రశాంతి, నక్క సిరియాల, ఆడేపు రవి తదితరులు పాల్గొన్నారు. భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామంలోని మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, సమావేశాలు మరియు సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడనుంది. ఈ భవనం గ్రామానికి ఒక శాశ్వత వేదికగా నిలవనుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శివన్నగూడ సంఘాల సమావేశం

**మర్రిగూడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

నల్గొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడ గ్రామంలో విఓ 1 2 గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ఈ రోజు ముఖ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి గ్రామ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వీఓఏలు, ఏఈ పీఆర్ హరీష్, ఏపీఎం వెంకట్ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, మహిళా సంఘాల బలోపేతం, పంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ముఖ్యంగా గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పేదల సంక్షేమ పథకాల అమలు, స్వయం సహాయక సంఘాల పురోగతిపై అధికారులు సూచనలు చేశారు. గ్రామ అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు.

మర్రిగూడలో గ్రామ సంఘాల భవన నిర్మాణానికి శంకుస్థాపమర్రిగూడ, ఫిబ్రవరి 18: ప్రభాతవార్త మర్రిగూడ మండలం కేంద్ర పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గ్రామ సంఘాల భవన నిర్మాణానికి ఈరోజు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఉపాధి హామీ పథకం ( ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్) నిధుల కింద రూ.10 లక్షల వ్యయంతో సంఘ బంధం 1, 2, 3 గ్రామ సంఘాల కోసం భవన నిర్మాణం చేపడుతున్నారు. ఈ సందర్భంగా భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిరీష లోకేష్ , వార్డు సభ్యులు, పిఆర్, ఏఈ, ఏపిఓ , ఈసి, వీఓఏఏస్ , సీసీ లు, ఏపీఎం లు మరియు గ్రామ సంఘ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి గ్రామ సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమని, భవనం నిర్మాణంతో సంఘ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగుతాయని ప్రజాప్రతినిధులు తెలిపారు.

## నేడు రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వేలంపాట

**చండూరు రూరల్. ఫిబ్రవరి18, ప్రభాతవార్త:**

మండలంలో గల తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర, విక్రయించేందుకు, ఫోటోలు తీసేందుకు గురువారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి తెలిపారు. ఈనెల 27 నుండి మార్చి 7వ తేదీ వరకు నిర్వహించే రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలంపాటలో పాల్గొనే వ్యాపారులు హాజరుకావాలని తెలిపారు. కొబ్బరికాయలు అమ్ముకునేందుకు రూ.10,000, లడ్డు పులిహోరకు 5000 రూపాయలు, కొబ్బరిచిప్పల సేకరణకు 5000 రూపాయలు, ఫోటోలు తీయాలనుకునేవారు 5000 రూపాయల చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ధర్మకర్తలు బోయపల్లి రాములు, కురుపాటి వెంకటమ్మ, జిల్లా నరసింహ, కారువంగ నరసింహ, ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇకనుండి దర్శనాలు పిఆర్ఓ ద్వారానే

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 18**

ప్రసిద్ధ సేవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి దివ్య క్షేత్రానికి పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో అమావాస్య వంటి పర్వదినాలలో స్వామి దర్శించుకోవడానికి వచ్చే వీఐపీల దర్శనాలు ఇకనుండి వీఆర్వో ద్వారానే జరుగుతాయని ఆలయ కార్యనిర్వణ అధికారి ఎస్ మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ పార్వతీజడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెర్వుగట్టు నందు 18.02.2026 నుండి శ్రీ స్వామివారి దర్శణమునకు వచ్చు వి.ఐ.పి.లు, ఇతర దర్శనముల నిమిత్తము వచ్చు వారి దర్శన ఏర్పాట్ల కొరకు ఎస్. ఇంద్రసేనారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ని పి.ఆర్.ఒ. గా నియమిస్తూ అదనపు బాధ్యతలు కేటాయించామని,కావున వి.ఐ.పి. భక్తులు, ఇతర దర్శనముల నిమిత్తము వచ్చే భక్తులు తప్పనిసరిగా పి.ఆర్.ఒ. ద్వారా మాత్రమే శ్రీ స్వామివారి దర్శనములు చేసుకోవాలని సూచించారు. సేవలందించిన భక్తులను అభినందించిన ఈవో: మంగళవారం రోజున అమావాస్య సంధర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడం వలన మూడుగుండ్ల వద్ద క్యూ



లైన్ మెయింటేన్ చేయడం, గర్భగుడి యందు భక్తులు సంయమనం పాటింటి శ్రీ స్వామివారిని దర్శనం చేసుకొనే విధంగా తదితర ప్రాంతాలయందు భక్తులకు శ్రీ స్వామివారి దర్శనంలో ఇబ్బందులు కలుగకుండా శ్రీ రవి సేవా సమితి, మిర్యాలగూడ వారు స్వచ్ఛందంగా సేవలందించి క్యూ లైన్ లను నిర్వహించినారు. ఇట్టి సేవల యందు పాల్గొన్నందుకుగాను దేవస్థాన కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు వారిని అభినందించారు.




## నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్. ప్రభాతవార్త .ఫిబ్రవరి. 18**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన., తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్య నారాయణ,పాల్గొని సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం మరియు వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సంఘం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు

## మతం మారాలని ప్రచారం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### తహశీల్దార్ కు ఫిర్యాదు



**చిట్యాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** మండలం లోని నేరేడ గ్రామంలో అదే గ్రామానికి చెందిన వడ్డేపల్లి ఎల్లయ్య గత కొంతకాలం క్రితం క్రైస్తవ మతం స్వీకరించి అదే కాలనీలో నివాసం ఉంటున్న హిందూ కుటుంబాలని మతం మారాలని తన ఇంటిపై ఉన్న మైక్ ద్వారా నిరంతరం ప్రచారం చేస్తూ మారనియడల నరకానికి పోతారని బెదిరిస్తూ హిందూ దేవి, దేవతలను దూషిస్తున్నాడని కొందరు గ్రామస్తులు తహశీల్దార్ విజయ కు ఫిర్యాదు చేశారు. తను మతం మారి ఇంకా ఎస్సీ రిజర్వేషన్లు పొందుతున్నాడని, మతం మారి కూడా ఇంకా హిందువుగానే కొనసాగుతూ ఎస్సీ రిజర్వేషన్ లబ్ధి పొందుతున్నాడని అలా కొనసాగడం రాజ్యాంగ విరుద్ధమని అతనిపై వెంటనే చర్య తీసుకోవాలని మతప్రచారం ఆపాలని ఎమ్మార్వో కు ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో నేరడ గ్రామానికి చెందిన అంబేద్కర్ కాలనీవాసులు ఐతపాక సత్తయ్య, సిలివేరి యాదయ్య, ఐతపాక అచ్చాలు, రామచంద్రం, గుండె వేణు, స్వామి, వడ్డేపల్లి ఎల్లయ్య, గాలయ్య తదితరులు ఉన్నారు.

## పోతరాజు కుంటను పునరుద్ధరించాలి : సిపిఐ డిమాండ్

**చిట్యాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



పట్టణంలోని పోతరాజు కుంటను పునరుద్ధరణ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. కుంటలో చెత్తను డంపింగ్ చేయడం మూలంగా వర్షాకాలంలో నీరు నిలువ ఉండడం మూలంగా జాతీయ రహదారి గుండా రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఆయన అన్నారు. చిట్యాల పట్టణంలో చేపట్టిన జాతీయ రహదారి పనులను వెంటనే పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. హైవే అధికారుల నిర్లక్ష్యం మూలంగా నిత్యం వాహనదారులు పలు ప్రమాదాలకు గురికావడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ ,సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య , పి దేవేందర్, ఏళ్ల రవి, కృష్ణ, మెండ నరసింహ, కన్నెబోయిన సాయిలు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందచేసిన కౌన్సిలర్

**చిట్యాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



మున్సిపాలిటీలోని 07వ వార్డు పరిధిలో మైనారిటీ మహమ్మద్ రజాక్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వార్డు కౌన్సిలర్ దేశపాక లతరాజేష్ రజాక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, క్వింటాలు బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పోకల సామ్యూల్, పోకల అశోక్, బోడ శ్రీను, అవురెండి సుందర్, పాల శివ, చిత్రగంటి శ్రీను, గంగాపురం గణేష్, జనగాం అర్జున్, జిట్టా నర్సింహా, చిత్రగంటి నవీన్, రుద్రవరం స్వామి, ఏర్పుల నరేష్, మేకల జయప్రకాశ్, పాల అభిషేక్ తదితరులు ఉన్నారు.

## ఆంగ్ల భాష పైపట్టుతో మెరుగైన అవకాశాలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 18**



ఆంగ్ల భాష పరిజ్ఞానంతో, భాష పైపట్టుతో మెరుగైన అవకాశాలను విద్యార్థులు పొందవచ్చని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకలపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ సెంటర్‌కు ఇంచార్జ్ డైరెక్టర్గా ధండా రవీందర్ రెడ్డిని నియ మిస్తూ ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ఆంగ్ల పరిజ్ఞానంతో విద్యార్థులు మెరుగైన అవకాశాలను అందిపుచ్చు కోవచ్చని ,ఆత్మ విశ్వాసం పెరుగుతుందని,ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఆంగ్ల విభాగ అధిపతి డా అరుణప్రియ,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆంగ్ల విభాగ అధ్యాపకులు, విద్యార్థులు,అభినందనలు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు 5 వేల ఆర్థిక సహాయం

**చిట్యాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** మున్సిపాలిటీలోని 10 వ వార్డుకు చెందిన దాసరి పెద్ద నరసింహ భార్య దాసరి పద్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వైద్య ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు సాయంగా పంపడం జరిగింది. అట్టి డబ్బులను



బాధితులకు సిలువేరు శేఖర్, దాసరి వెంకటేశం, కంభంపాటి సతీష్, తీగల కిరణ్, మంచాల గణేష్, జడల సుమన్, అమరోజు మదన్, దాసరి బిక్షం, దాసరి స్వామి, అనిమల పరమేష్, దాసరి గోపాల్, బొప్పని హరిబాబు, దేశట్ల ఉపేందర్, తదితరులు బాధితురాలికి అందజేశారు.

## ఆడపిల్లలని పుట్టనిద్దాం ఎదగనిద్దాం

### బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 18** నార్కట్ పల్లి మండలం, అక్కే నపల్లి సెక్టారు, అమ్మనబోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీస్ అధ్వర్యంలో నిర్వహించిన ఖిబేటీ బచావో బేటీ పడావో " కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్వైజర్ అంజలి మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం మరియు సమాజంలో ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి, బాల్యవివాహాలు జరగకుండా,భ్రూణ హత్యలు, ట్రాఫికింగ్, లైంగిక వేధింపులు, గుడ్ టచ్, బ్యాడ్ టాబ్ గురించి, పరిశుభ్రత గురించి, బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే కష్ట , నష్టాల గురించి అవగాహన కల్పించారు. తదుపరి బాల్యవివాహాల మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం బేటి బచావో,బేటి పడావో అంశంపై ప్రతిజ్ఞ చేసి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఐసీడీస్ సూపర్వైజర్ అంజలి, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శేఖరెడ్డి, పీ అండ్ జీ ప్రథమ్ ఎన్జీవో అరుణ శ్రీ,స్కూల్ టీచర్లు మరియు ఆంగన్వాడీ టీచర్లు రేణుక, జయమ్మ, హైమా, హేమలత, జ్యోతి, సౌంజన్య, సునంద, బి.విజయ, ఆర్.విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు బైకులు ఇస్తే తల్లిదండ్రులపై కేసు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : మైనర్లకు బైకులు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై నవీన్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎస్సై నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ద్విచక్ర వాహనాలపై ఆకతాయిలుగా తిరుగుతున్న వ్యక్తులను, మైనర్లు నడుపుతున్న వాహనాలతో పాటు పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ లూ డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. వాహనాలపై ఆకతాయిలుగా తిరుగుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నవీన్ కుమార్ హెచ్చరించారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు గా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్డు భవనాల.సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యాపకులకు సూచించారు. అవసరమైతే ప్రతిరోజూ అదనంగా రెండు గంటలు ఎక్స్ట్రా క్లాసులు తీసుకుని విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లండని అన్నారు. బుధవారం నల్లగొండ కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు ఆలోచించాలన్నారు. ఇంటర్మీడియట్ జీవితంలో టర్నింగ్ పాయింటని, ఈ దశలోనే భవిష్యత్ నిర్ణయమవుతుందని చెప్పారు. విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలపై దృష్టి పెట్టాలని సూచించారు. లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడి చదివితే తప్పకుండా విజయం సాధించగలరన్నారు. భవిష్యత్ లో ఏఐ (కృత్రిమ మేధస్సు) రంగంలో కూడా అవకాశాలు విస్తృతంగా ఉంటాయని, ఆ దిశగా ఆలోచించాలని చెప్పారు. బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, స్వంత ఊరికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎంత మంది విద్యార్థినులు డాక్టర్లు కావాలని లక్ష్యంగా పెట్టుకుంటారో, అంతమందిని చదివించేందుకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఐటీ, డాక్టర్, ఇంజనీర్ కావాలనే లక్ష్యాల కోసం నాపూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థినులందరికీ ఎంసెట్ కోచింగ్ మెటీరియల్ సదుపాయం



ఇస్తామని తెలిపారు. ప్రతిరోజు రెండు గంటలు అదనపు తరగతులు నిర్వహించాలని అధ్యాపకులను ఆదేశించారు. విద్యార్థులు ప్రతిరోజు 10 గంటలు కష్టపడి చదువుకోవాలని విద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చదవాలి. కళాశాలకు నూతన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఆదివారం లోపు పాత బిల్డింగ్ ను కూల్చి నూతన బిల్డింగులకు కట్టడానికి ప్లాన్ చేయండని కమిషనర్ కు చెప్పారు. తిప్పర్తి ,కనగల్లు మండలంలో ఇప్పటికే జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ లు మాట్లాడారు. ఆర్డీవో వై అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అశ్రప్ అమిర్ అలీ. కళాశాల ప్రిన్సిపల్ ఎం పద్మ పాల్గొన్నారు.

# ప్రజా పోరాట యోధుడు శేఖర్ రెడ్డి

**డిండి, ఫిబ్రవరి, ప్రభాతవార్త,**



ప్రజా పోరాటపు వేగుచుక్కగా కార్మిక కర్షక పోరాటాల వెలుగు రేఖగా తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ కోసం ప్రజల కోసం పాటుపడిన విరామ మెరగని కమ్యూనిస్టు కామ్రేడ్ తిప్పర్తి శేఖర్ రెడ్డి సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి, ఖానాపూర్ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం అమరజీవి కామ్రేడ్ తిప్పర్తి శేఖర్ రెడ్డి 40వ, వర్ధంతి సందర్భంగా ఖానాపూర్ గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఎర్రజెండాలు చేతబట్టి డప్పు చప్పులతో కామ్రేడ్ శేఖర్ రెడ్డి స్మారక స్థూపం వద్దకు ర్యాలీగా చేరి స్తూపం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శేఖర్ రెడ్డి స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, ఖానాపూర్ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం, కార్మిక కర్షకుల కోసం దేవరకొండ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో మొదటి వరుసలో ఉండి ఉద్యమంలో అగ్రభాగాన నిలిచేవారని కామ్రేడ్ శేఖర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి తన చివరిశ్వాస వరకు పనిచేస్తూ ప్రజల కోసం పార్టీని నమ్ముకున్న కార్యకర్తల కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. దేవరకొండ తాలూకా యువజన కార్యదర్శిగా పనిచేసి నియోజకవర్గంలో యువజన సంఘాన్ని బలోపేతం చేశారని, ఖానాపూర్ సర్పంచిగా గ్రామ అభివృద్ధి తో పాటు పార్టీ బలోపేతానికి కార్యకర్తల సంక్షేమానికి పాటు పడ్డారని, మండలాలు ఏర్పాటు అయ్యాక మొదటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిండి మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారని, డిండి ఆయకట్టు దారుల ప్రధాన కార్యదర్శిగా, రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల బలోపేతం కోసం విరామ మెరుగని కమ్యూనిస్టుగా ఆయన రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని ఆయన జీవితం నేటి తరానికి, యువతకు, పార్టీ నాయకత్వానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన చనిపోయి 40 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రజల్లో ఆయన చేసిన పోరాటాలు, కార్యక్రమాలు ప్రజలు మాట్లాడుకోవడం, చర్చించుకోవడం గర్వించదగ్గ విషయమని విజేందర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వడ్డెమాను లచ్చయ్య, శాఖ కార్యదర్శి కొత్తగొల్ల చిన జంగయ్య, కొత్తగొల్ల పేద జంగయ్య, తాటికొండ శ్రీను, వేముల శ్రీను, మాడ్గుల శ్రీను, దామోదర చారి, వెంకటయ్య, పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంఖు చక్ర నామాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తాయి

**పెద్దకాపర్తిలో తిరుమలనాథ స్వామి ఆలయంపై శంఖు చక్రాల ప్రతిష్ఠ**

**శంఖు చక్రాల వితరణ చేసిన సర్పంచ్ కాటం వెంకటేశం దంపతులు**



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి ఆలయంపై శంకు చక్రాల ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం పద్మ దంపతులు సొంత డబ్బులతో ప్రత్యేకంగా శంకు చక్రాలను తయారు చేయించి ఆలయానికి సమర్పించారు. బుధవారం ఆలయంలో అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలతో పాటు శాస్త్రోక్తంగా శంఖు చక్రాల ప్రతిష్టాపన చేశారు. అనంతరం హోమం కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ ఓర్సు రాజ్ కుమార్ దంపతులతో పాటు పలువురు పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందజేసి, తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



సర్పంచ్ కాటం వెంకటేశం మాట్లాడుతూ శంఖు చక్రాలు వైష్ణవ సంప్రదాయానికి ప్రతీకలని, ఆలయ గోపురంపై వాటి ప్రతిష్ఠతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుందని అన్నారు. భక్తులు దర్శించుకునే ప్రతి సందర్భంలో దేవునిపై నమ్మకం, భక్తి, సత్సంకల్పాలు బలపడతాయని పేర్కొన్నారు. శంఖు చక్రాల ప్రతిష్ఠతో ఆలయానికి కొత్త శోభ వచ్చిందని, గ్రామంలో భక్తి పరంపర మరింత బలపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు సాగర్ల భానుశ్రీ భిక్షం, ఆవుల సుందరయ్య, అందే అండాలు రాములు, జోగు సురేష్, మాజీ ఎంపీటీసీ ముద్దసాని నీత వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, దేవస్థానం డైరెక్టర్లు ఏర్పుల యాదమ్మ, నరసింహ, చలమల్ల మసూద్ రెడ్డి, జిల్లా నరసింహ, వార్డు సభ్యులు ఏర్పుల యాదయ్య, సాగర్ల నవ్య శ్రీ, నాగరాజు, మర్రి హరీష్ రెడ్డి, జిల్లా ప్రశాంత్, ఏదుళ్ల అజిత్ రెడ్డి, తెల్సూరి సైదులు, నూతి వెంకటేశం, డాక్టర్ కిరణ్, నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్స్ రిజిస్ట్రేషన్" చేయించుకునేలా అవగాహన కల్పించాలి

**అని వ్యవసాయ అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త .ఫిబ్రవరి .18** బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5,54,347 మంది పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతులు ఉన్నారని, ఇప్పటివరకు 2 లక్షల 41 వేల 39 మంది రైతులు మాత్రమే ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తక్కిన రైతులందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకుగాను రైతులకు అవగాహన కల్పించాలని, మీసేవ లేదా వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర లాగిన్ చేసుకోవాలని చెప్పారు. దీనివలన కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల కింద రైతులు లబ్ధి పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .రానున్న కాలంలో వ్యవసాయ రంగం మొత్తం డిజిటలైజేషన్ చేయనున్న దృష్ట్యా ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించి అందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మండల వ్యవసాయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త :** శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం కమలాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి రథోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. రథోత్సవానికి హాజరైన రవీంద్ర కుమార్ ఆలయంలో కొలువు దీరిన స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని తప్పనిసరిగా పెంపొందించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రవీంద్ర కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ కశిరెడ్డి రవీందర్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ రేపని ఇద్దయ్య, చెన్నారం సర్పంచ్ రమావత్ తులిసిరం, స్థానిక ఉప సర్పంచ్ బోదసు రాములు, నేనావత్ నాగార్జున, కీమా, వాగ్య నాయక్, సుదర్శన్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్‌కు సమగ్ర సన్నాహాలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లాలోని మసీదుల వద్ద అన్ని మౌలిక వసతులను సమగ్రంగా కల్పించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. ముస్లిం సోదరులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రార్థనలు నిర్వహించుకునేలా విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని మినీ మీటింగ్ హాలులో బుధవారం నిర్వహించిన శాంతి సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. రంజాన్ మాసం పవిత్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా నమాజ్ సమయాల్లో విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పటిష్టంగా చేపట్టాలని, చెత్త తొలగింపు, శుభ్రత నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. తాగునీటి సరఫరా సమయానికి అందేలా చూడాలని, మున్సిపాలిటీ పరిధిలోని మసీదులు, ముస్లిం కాలనీల్లో వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రార్థనా సమయాల్లో ఎలాంటి అంతరాయం లేకుండా సౌకర్యాలు కల్పించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో మతసామరస్య వాతావరణాన్ని కొనసాగించేందుకు



అన్ని వర్గాలు సహకరించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. రంజాన్ మాసాన్ని సోదరభావంతో, ప్రశాంతంగా నిర్వహించుకునేలా జిల్లా పరిపాలన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అడిషనల్ ఎస్పీ లక్ష్మీ ్మనారాయణ మాట్లాడుతూ, రంజాన్ సందర్భంగా మసీదుల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని చెప్పారు. ప్రార్థనా సమయాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు సున్నిత ప్రాంతాల్లో అదనపు నిఘా పెంచుతామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, పోలీస్ అధికారులు, మత పెద్దలు, మున్సిపల్, విద్యుత్, రెవిన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పూర్తి పనులకు గడువు విధించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)**

:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను కఠినంగా ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని మినీ మీటింగ్ హాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీడీవోలు, ఏపీవోలు, హౌసింగ్ సిబ్బంది, గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు. మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, పూర్తయిన ఇళ్ల సంఖ్య, ఇంకా నిర్మాణంలో ఉన్న ఇళ్ల వివరాలు, లబ్ధిదారులకు అందుతున్న ఉపాధి హామీ పథకం ప్రయోజనాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షి ంచారు. జిల్లాలో ఇప్పటివరకు పూర్తి అయిన ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులందరికీ జాబ్ కార్డులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద 90 రోజుల పనిదినాలకు లబ్ధిదారులకు అందిన వేతనాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పూర్తి స్థాయిలో ఉపాధి హామీ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసిన లబ్ధిదారులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కూడా పూర్తి చేస్తే వారికి ప్రభుత్వం అందిస్తున్న రూ.12 వేల ప్రోత్సాహకాన్ని తక్షణమే మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. మండల స్థాయిలో



అధికారులు క్రమం తప్పకుండా ఫీల్డ్ పర్యటనలు నిర్వహించి నిర్మాణ పనులను పరిశీలించాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష ్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నందున అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, శ్రీరాములు, ఎంపీడీవోలు, ఏపీవోలు , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గుర్రపు డెక్క ఆకు తొలగింపు

**బీబీనగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

మండలంలోని రాఘవాపురం చెరువు నుండి వెళ్లే బొల్లెపల్లి కాల్వ పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులకు మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి తన సొంత నిధుల ద్వారా తోడ్పాటు అందిస్తున్నట్లు రాముని గుండ్ల తండా మాజీ సర్పంచ్ భానోత్ ఉమ్లా నాయక్, బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ తెలిపారు. బుధవారం రాఘవాపురం గ్రామంలో గుర్రపు డెక్క ఆకు కంప చెట్లు తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొక్క జైపాల్ రెడ్డి రైతు పక్షపాతి అని, రైతులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. బొల్లేపల్లి కాల్వ నుండి వెళ్లే నీరు గుర్రపు డెక్క ఆకు అధికంగా ఉండడం వల్ల నీటి ప్రభావం తగ్గడంతో రైతులు కోరడంతో



పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులు చేపట్టడంతో రైతులు బొక్క జైపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాఘవాపురం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాయకులు భానోత్ రాజు నాయక్, బుయ్య యోగేశ్వర్ గౌడ్, తెల్జూరి బిక్షపతి యాదవ్, కొర్ని రమేష్, జయరాం నాయక్, వెంకన్న నాయక్, బాలు నాయక్, బుచ్చ నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ హరిజనవాడ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**రామన్నపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సంజీవయ్య నగర్ హరిజనవాడ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ గా సల్ల జానీ, తాసిల్దార్ గా చల్ల సుశాంత్, మండల అభివృద్ధి అధికారిగా గొర్ల హారిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నకిరెకంటి లిఖిత తదితరులు తమ తమ హోదాలలో చక్కటి ప్రతిభను చూపి చూపులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయుల బాధ్యతను అలవర్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐటిపాముల జలజాక్షి , ఉపాధ్యాయుల బృందం నాగయ్య, పుష్పవతి ,అబ్దుల్ రహీం ,వసంతా దేవి, కుమారస్వామి, సునీత తదితరులు పాల్గొన్నారు






# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి

**వలిగొండ ఫిబ్రవరి 18 ప్రభాత వార్త**



:ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిర్ణీత గడువులోపు పూర్తి అయ్యేందుకు అధికారులు లబ్ధిదారులకు సూచనలు సలహాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓ శోభారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పురోగతి, గ్రౌండ్ లెవెల్ లో అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చించారు . పనులు వేగవంతం అయ్యేందుకు అవసరమైన సూచనలు మార్గదర్శకాలు అధికారులకు సూచించారు. లబ్ధిదారులు ఐదు లక్షలు మించకుండా ఇండ్ల నిర్మాణం చేసుకోవాలి అప్పులు చేయకూడదని అధికారులు లబ్ధిదారులకు సూచించాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ కార్యక్రమం విజయవంతం చేయడానికి అధికారులు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. జలెందర్ రెడ్డి, ఎంపీ ఓ సయ్యద అర్జుమాన్ బాను, పి ఆర్ ఏ ఈ సందీప్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ రమ్యశ్రీ, ఏపీవో పరశురాములు, ఈసీ విక్రమ్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యం

**బీబీనగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



:గ్రామ అభివృద్ధి లక్ష ్యంగా ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో అంగన్వాడి కేంద్రంలో బాత్ రూమ్ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాణి, వార్డు సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,తోరుపునూరి రవి, రక్తని పూర్ణిమ కుమార్, పొట్ట మంగమ్మ గుంటిమీది విజయలక్ష్మి ్మ అంగన్వాడి టీచర్ షాహిదా, సిలువేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు భానుప్రకాష్ రెడ్డి ఎంపిక

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 మిర్యాలగూడ**

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బక్కల్వాడ లో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న భానుప్రకాష్ రెడ్డి నల్లగొండలో జరిగిన జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలో విజయం సాధించి, మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి తెలిపారు. విద్యార్థి సాధించిన గోల్డ్ మెడల్ ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సైదులు, శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు మాధవి,శ్రీనివాసరావు, అజ్మత్



ఖాన్, నీలియా, చిన్నయ్య, నల్లమేకల వెంకయ్య ముదిరాజ్, దనావత్ శ్రీనివాస్ ,మక్ల, ఉదయ్ కుమారి, శ్రీదేవి, గిరిజ, భాను, సునీత శ్రీనివాస్ రెడ్డి, జయరాజు దాసు, బాలు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు శిక్షణా తరగతులలో మాట్లాడుతున్న ఎంపిడిఓ వంశీదర్

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 18ప్రభాత వార్త**

మూడవ రోజు,గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ తరగతులకు హాజరైన వారందరికీ ధన్యవాదములు తెలుపుతూ, శిక్షణ తరగతుల గురించి. స్థానిక మండల పరిషత అభివృద్ధి అధికారి మాట్లాడుతూ. వార్డు సభ్యులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,,మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే దేశాభివృద్ధని, గ్రామాలు స్వయం సమృద్ధి సాధించి సుభిక్షంగా వుండాలంటే అభివృద్ధి గ్రామస్తాయి నుంచే జరగాలని, అందుకు అవసరమయ్యే, ఆర్థిక వనరులు,మోలిక వసతుల పై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని,అందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవగాహన కార్యక్రమం లో పాల్గొని మీయొక్క, విధులు, బాధ్యతలను



మీరు సక్రమంగా నిర్వర్తించేందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో దోహదం చేస్తాయని మాట్లాడారు. కార్యక్రమం లో ట్రైనీ టీచర్స్ లింగా రెడ్డి,శివ, వినయ్ మండల ఎంపిఓ సంగీత, మాడుగపల్లి పంచాయితీ సెక్రటరీ ఖాసీం వార్డు సభ్యులు తదితరులున్నారు.

## పేద విద్యార్థులకు చేయూత

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 18ప్రభాతవార్త**

మండలంలోని చిరుమర్తి యూపిఎస్ పాఠశాల విద్యార్థులకు,గజ్జి నాగభూషణం ట్రస్ట్ ద్వారా,గత పదిహేను సంవత్సరాలుగా ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు.ఈ 2025 26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చినవిద్యార్థులకు నాలుగు ఐదు ఆరుతరగతులకు చెందిన విద్యార్థులకు మొదటి ప్రతిభా పురస్కారం కింద 1400 రూపాయలు, ద్వితీయ ప్రతిభా పురస్కారం కింద 1200 రూపాయల చొప్పున మొత్తంగా 15 వేల ఆరు వందల రూపాయలు. ఇద్దరు దివ్యాంగుల విద్యార్థులకు చెరో 1000 చొప్పున 2000 రూపాయలు అందజేశారు, అదేవిధంగా దివ్యాంగురాలైన ఆశ్ర వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు, మరో దివ్యాంగుడైన సంపత్ కు ట్రై సైకిల్ అందచేయుటకు శివాలయం కమిటీ అధ్యక్షుడు సోమేశ్వర ధార్మిక పరిషత్ అధ్యక్షులు అయిన గజ్జి మధుసూదన్ అమృతవల్లి అందచేయనున్నట్లు, గజ్జి నాగభూషణం



కూతురైన కామిశెట్టి సరళ, విద్యార్థులకు యోగా చేయడానికి కావలసిన మోలిక సౌకర్యాలనుకల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జి నాగభూషణం,గజ్జి అనసూయ, కామిశెట్టి సరళ, సర్పంచ్ కూరెల్ల నాగమణి వెంకటాచారి. ప్రధానో పాధ్యాయులు మారోజు విజయ, ఉపాధ్యాయులు అచ్చుమ్మ,ప్రభాకర్,సతీష్, జానీ బేగం, సైదులు తదితరులున్నారు.

## టెన్త్ విద్యార్థులకు ప్యాడ్ పంపిణీ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి కొర్ర సురేష్ ప్యాడ్ లను, పెన్నులను బుధవారం అందజేశారు.సురేష్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2011 12 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేశారు. అదే పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి ఫైర్ ఫైటర్ టెక్నికల్ ఉద్యోగాన్ని పొంది మిర్యాలగూడలో విధులు నిర్వహిస్తున్నారు. నేను చదువుకున్న పాఠశాలకు నాకు ఉన్నంతలో సహాయం చేయాలనే ఆలోచన తో పాఠశాలలో చదువుతున్న 115 మంది పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ధర్మనాయక్, మిర్యాలగూడ అగ్ని మాపక స్టేషన్ ఆఫీసర్ యాదగిరిలతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మా నాయక్ మాట్లాడుతూ కొర్ర సురేష్ విద్యార్థి చేసిన సేవలు పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది రమేష్,నరేష్,బెంజమేన్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు కుర్ర కృష్ణ కాంత్ నాయక్, ముంతాజ్ బేగం, తావుర్య, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్షి ్మ, అశ్విని,స్పందన, బేబీ రాణి, వినోద, కాంతయ్య, జానయ్య, మీనా, లక్ష ్మయ్య, జంగయ్య, స్వామి, భవాని, నస్రీన్ , సీమ,పేరయ్య తదితరులు పాల్గొన్నారు

## క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన విద్యుత్ డి ఈ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



తెలంగాణ విద్యుత్ ఎస్సి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండం బుధవారం మిరా ్యలగూడ విద్యుత్ డి ఈ శ్రీనివాసచారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస చారి మాట్లాడుతూ ఉద్యోగ సిబ్బంది ఐక్యత చాటందుకు సంక్షేమ సంఘం కృషి చేయాలని క్యాలెండరు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ కోడి రెక్క రవికుమార్, ఏ ఈ అమర్ సింగ్ నాయక్ , ఏ ఏ ఓ శ్రీనివాసరావు లతో పాటు చీఫ్ అడ్వైజర్ విజయకుమార్, సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొండల్ నాయక్, కొండేటి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షమయ్య, వైస్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, ట్రెజరర్ ఆంజనేయులు ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీందర్ నాయక్, జాయింట్ సెక్రటరీ జనార్ధన్, శ్రీరాములు, వల్లంపట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త



## మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణకు ఘన సన్మానం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ కు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. పద్మశాలి సంఘం స్టీరింగ్ కమిటీ,పట్టణ కమిటీ గజమాలతో చైర్ పర్సన్ దంపతులను ఘనంగా సత్కరిచారు. అదే విధంగా14వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి శ్రీనివాస్ సన్మానించారు. పట్టణ పద్మశాలి ఆడపడుచు చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. పద్మశాలి కులస్తురాలకు చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి పద్మశాలీలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధబాలకృష్ణ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని, స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్ది,పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చేస్తానన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిభిరం ఏర్పాటు

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 18ప్రభాతవార్త**



పశు సంవర్ధక శాఖ, స్థానిక పశువైద్యశాల ఆధ్వర్యంలో, ఫిబ్రవరి 19 తారీఖున మండల కేంద్రంలోని పశు వైద్యశాల యందు, ఉచిత పశు వైద్య శిబిరంలో, గర్భకోశ నివారణ కు చికిత్స, ఆవులలో,గేదెలలో నట్టల నివారణకు మందులను, చుడి నిలవని పశువులకు ప్రత్యేక చికిత్స ద్వారా వైద్యం అందించనున్ననందున. స్థానిక పాడి రైతులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని, మండల పశువిద్యాధికారి, డాక్టర్ వినయ్ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## నిబంధనల మేరకు కార్యాలయ మార్పు

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 18ప్రభాతవార్త**



ప్రభుత్వ కార్యాలయాలు, కార్యాలయ విధులు, ప్రయివేటు భవ నాలలో ఉండరాధనే నిబ ంధన ల మేరకు, స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ను,మండల కేంద్రం లో ఉన్న రైతు వేదికలోకి మార్చినట్లు, ఫిబ్రవరి 19 నుంచి, మండల పరిషత్ కార్యాలయం సేవలు రైతు వేదిక నుంచి కొనసాగ నున్నట్లు,కావున మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులు గమనించగలరని కోరుతూ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంశీధర్ పత్రిక ప్రకటన లో తెలిపారు.

# వెల్లటూరు లిఫ్టు 1500కోట్లు మంజూరు





## భూములకు పుష్కలంగా నీరు
## మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మేళ్ళచెర్వు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్స వముల బ్రహ్మోత్స వముల తిరునాళ్ళ జాతర కార్య క్రమములో బుధవారం రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. పెద్దసైజు ఎద్దుల పందె ములను, ఎద్దుల బలప్రదర్శనల ను ప్రారంభించారు. ఎద్దుల పందెములను, కబడ్డీ పోటీలను తిలకించారు. శ్రీ స్వయంభూ శివలింగమును దర్శించుకున్నారు. అభిషేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సంధర్భముగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పాతవెల్లటూరు సమీపాన కృష్ణానదిపై రూ 1500 కోట్లతో మహాత్మా బ్రాంచ్ కెనాల్ లిఫ్టు మంజూరు చేసామని వేగవంతముగా పనులు పూర్తి చేస్తామని, దొండపాడు 2వ లిఫ్ట్ మంజూరు చేసామని, రూ630 కోట్లతో పాలకీడు మండలం, జాన్ పహాడ్ లిఫ్ట్ మంజూరు చేసామని ఈ కొత్త లిఫ్టుల ద్వారా సుమారు లక్ష ఎకరాలకు పుష్కలంగా 2 పంటలకు నీరు సరఫరా అవుతుందని అన్నారు.

లిఫ్ట్ నిర్మాణపనులు వేగవంతం గా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సాగర్ కాలువలలో నీరు వృధా కాకుండా కాలువలకు బలంగా సిమెంట్ లైనింగ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మేళ్ళచెరువు ఉమ్మడి మండలంలోని అన్నిగ్రామాల భూములకు పుష్క లంగా నీరు అందుతుందని తెలిపారు. మేళ్ళ చెరువుతో తనకున్న 32 సం.ల అనుబంధాన్ని ఉత్తమ్ గుర్తుచేసుకున్నారు. ప్రతి సంవత్సరము క్రమం తప్పకుండా శ్రీస్వయంభూ శివలింగమును దర్శించుకుంటున్నామని అన్నారు. ఎద్దుల పందెముల అంటే తనకు చాలా ఇష్టమని ప్రతి సంవత్సరము శ్రద్దగా ఇక్కడ ఎద్దుల పందెములు తిలకిస్తున్నానని అన్నారు. మేళ్ళచెరువును తన మానసపుత్రిక భావిస్తున్నానని హర్షద్వానాల మధ్య తెలిపారు. మేళ్ళచెరువు నుంచి హైదరాబాద్ వరకు ప్యాసింజర్ రైలు నడిప స్తామని తెలిపారు. అన్ని గ్రామాలకు నాణ్య వంతమైన రోడ్లు వేయించానని, భారీస్థాయిలో లిఫ్టు ఏర్పాటుచేసానని ప్రతి ఒక్కరికి సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని విద్య, విద్యుత్, వైద్యంతో పాటు ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించానని వేలాది కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేయటం జరిగిందని మేళ్ళచెర్వుపట్ల, ఇక్కడి ప్రజల పట్ల నాకు ప్రత్యేక ప్రేమ, అభిమానాలు, అప్యాయతలు ఉన్నాయని అన్నారు. తిరునాళ్ళ జాతర కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నానని అన్నారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో కొద్దిసేపు సమావేశం అయ్యారు, పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, పోశం నర్సిరెడ్డి, వీరారెడ్డి, స్థానిక సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణు వర్ధనశర్మ, శివధనుంజయశర్మ, బానుకిరణ్ శర్మ, సాయిమహేశ్ శర్మ, పెద్దసంఖ్యలో స్థానిక పెద్దలు, మండలపెద్దలు, అన్నిగ్రామాల ప్రజా ప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు, ధర్మ కర్తలు, జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భారీసంఖ్యలో భక్తులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు
## వాసవి, వనిత క్లబ్‌ల ఘన సన్మానం


నేరేడుచర్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి లను వాసవీ, వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు వెంకటరెడ్డి సందీప్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పూలమాలలతో పట్టు శాలువాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వాసవి క్లబ్, వనిత క్లబ్ అధ్యక్షులు నీలా రామ్మూర్తి , చారుగుండ్ల మల్లిక ,ఐపిసి ఆఫీసర్ రాచకొండ విజయలక్ష్మి , రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, కందిబండ వాసంతి, కొత్తా లక్ష్మణ్, ఊట్కూరి నటరాజు, గెల్లీ లక్ష్మీ ప్రసన్న, గెల్లీ లక్ష్మీనారాయణ,గోళ్ళ సుధాకర్, యీగా శ్రీనివాసరావు ,చెరుకు రాము, చారగుండ్ల వెంకటేశ్వర్లు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, రేపాల ఊర్మిల, కోశాధికారి జెగిని శ్రీవాణి, గరిణె జ్యోతి, రాచకొండ అంజయ్య, గుండా సత్యనారాయణ, పోతుగంటి సత్య నారాయణ, మాశెట్టిసైదయ్య ,తడకమళ్ళ పరమేశం,పోలిశెట్టి ఈశ్వరయ్య, జూలూరు అశోక్,ఉప్పల కృపాకర్, గజవెల్లి వెంకటేశ్వర్లు, గజ్జల కోటేశ్వర రావు, నీలా శ్రీనివాస్,గెల్లి శ్రీనివాస్, భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసు, కందిబండ హరిప్రసాద్, వాసు. వీరవెల్లి కోటేశ్వరరావు, గుంటూరు రవి, గుంటురు శ్రీనివాస్ సింగిరికొండ లచ్చయ్య పారేపల్లి అశోక్ , కొక్కండ్ల సుజాత,నీలా కళ్యాణి, పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడు
## సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణం లోని ఇందిరా భవన్ లో ఐ ఎన్ టి యూ సి జాతీయ అధ్యక్షులు డా జీ సంజీవ రెడ్డి 97వ పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేవేడుకలు ఐ ఎన్ టీ యూ సి నియోజకవర్గ కమిటీ అధ్వర్యం లో బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన కేకు ను కట్ చేసి డాక్టర్ సంజీవరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేకుతో పాటు స్వీట్లు పంపిణీ చేసారు. ఐ ఎన్ టి యు సి నియోజక వర్గ బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ డా.జీ. సంజీవరె డ్డి రాష్ట్రంలో దేశంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారని అయన సేవ లను కొనియాడారు. సంజీవరెడ్డి నిండు నూరేళ్ల ఆయుష్షు తో జీవించాలని కోరుకుంటున్నామ ని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య పట్టణ అధ్యక్షులు పాశం రామ రాజు యాదవ్, మద్దం నాగేందర్. తోట లక్ష్మ య్య. ఎస్ డబ్ల్యూ సీ యూ నియన్ అధ్యక్షులు కందుల వెంకన్న, శీలం వీరయ్య. నాగ రాజు నాయక్. గడ్డం శ్రీను తది తరులు పాల్గొన్నారు






## యూరియా యాప్‌తో రైతుల అవస్థలు
### టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరబం



**నేరేడుచర్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**
యూరియా యాప్ తో రైతులు సతమత మవుతున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరబండి సురేష్ బాబు విమ ర్శించారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా యాప్ వల్ల పల్లెల్లో రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. ఇంతవరకు కొంతమంది రైతులు రెండవసారి యూరియా దొరకక పొలాలు ఎర్రగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఫర్టిలైజర్ షాప్ ల ముందు చెప్పులు పెట్టి యూరియా కొనడం వలన ఎక్కడ ప్రభుత్వం మీద వ్యతిరేకత వస్తుందోనని యాప్ తెచ్చారని తెలంగాణ లో ఎక్కువగా పేదవారు ప్రభుత్వ భూమి సాగు చేస్తున్నవారే అధికంగా ఉన్నారని వారి భూమికి రిజిస్ట్రేషన్ లు లేక వారికి యూరియా దొరకడం లేదని అన్నారు.సెల్ ఫోన్ వాడకం తెలిసినోడికే యూరియా కొద్దో గొప్పో లభిస్తుందని ఎంతోమంది పేద రైతులు బ్లాక్ ల్లో కొనుగోలు చేసే దుస్థితి ఏర్పడిందన్నారు. కౌలు రైతులు పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ఫర్టిలైజర్ దుకాణాల్లోనే యూరియా లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కల్మేట్ తండాలో ఘనంగా సద్గురు
## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

పాలకీడు ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



జాన్ పహాడ్ దర్గా పంచాయతీ కల్మేట్ తండా లో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి ఉత్సవాలు భూక్య నాగరాజు ఉప సర్పంచ్, రూపావత్, వెంక టేశ్వర్లు, బిఆర్ యస్, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు, ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది. ఇట్టి జయంతి ఉత్సవాలను గిరిజనులు మేధావులు విద్యావంతులు ప్రజాప్రతినిధులు మొదలైన వారు పాల్గొని ఘనంగా మేరమయాడి సద్గురు సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలకీడు ఎస్సై కోటేశ్ డెక్కన్ సిమెంట్ పరిశ్రమ సిజియం నాగమల్లేశ్వరావు . రూపావత్ గబ్రు రైల్వే ఉద్యోగి, మధు నాయక్ గిరిజన శక్తి రాష్ట్ర నాయకుడు, మాజీ సొసైటీ డైరెక్టర్ బాణావత్ వెంకటి ,రూపావత్ లక్ష్మ , లవుడియా బాలు 1వార్డు మెంబర్,రూపావత్ రమేష్ , భూక్య ప్రకాష్ , బాణవత్ లింగా, బాణవత్ మోతీలాల్, రమవత్ సాయి కుమార్, భూక్య విరన్న తదితరులు పాల్గొని ఘనంగా సేవాలాల్ మహారాజ్ గారి జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది.

## ఘనంగా సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నేరేడుచర్ల లో బుధవారం రాజీవ్ గాంధీ పెయింటర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలోజాతీయ ఐఎన్ టి యుసి అధ్యక్షులు జి సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, ఈ కార్య క్రమంలో పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు అమరవరపు శ్రీరాములు ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మండల ఐఎన్టీయూసీ అధ్యక్షులు నన్నే పంగశ్రీనివాస్ కోశాధికారి ఇంజమూరి మల్లయ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌరవ సలహాదారులు వింజమూరు జానయ్య అంబేద్కర్ అంబేద్కర్ ప్రింటర్స్ యూనియన్ అధ్యక్షులు వరాల సైదులు శంకర్ దాదా సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

తిరుమలగిరి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త.

పట్టుదల, క్రమశిక్షణతో చదువుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రిన్సిపాల్ గుమ్మడవెల్లి హయగ్రీవమూర్తి అన్నారు. పట్టణ కేంద్రంలోని తిరుమల సహకార జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థులకు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి, ఇష్టంతో చదివితేనే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేసి కష్టపడి చదివిస్తారని, వారి ఆశలను వమ్ము చేయరాదని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కేవలం మార్కులు మాత్రమే ప్రామాణికం కాదని, నైపుణ్యాలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు కూడా ఎంతో అవసరం అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపే మార్గదర్శకత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. ఇది పరీక్షల



సమయమని, విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలని, తగినంత నిద్ర, మంచి ఆహారం తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. వార్షిక పరీక్షలు పూర్తై వరకు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు శేఖర్, సత్యనారాయణ, వెంకన్న, లింగయ్య, ఓంకార్, కరుణాకర్, వీరయ్య, బిక్షపతి, యాకయ్య, కిరణ్, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనానికి భూదానం

తుంగతుర్తి . ఫిబ్రవరి 18. ప్రభాత వా



మండల పరిధిలోని గుడి తండా గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానికి, స్త్రీ శక్తి భవన కార్యాలయా నిర్మాణాలకు గ్రామానికి చెందిన లకావత్ హుస్సేన్ 484 గజాల స్థలాన్ని దానం చేశారు .బుధవారం గ్రామంలో జరిగిన గ్రామసభలో భూమి పత్రాలను గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు ఝాన్సీ కి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోతు ఝాన్సీ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు .అనంతరం స్థల దాత లకావత్ హుస్సేన్ ను అభినందించారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చింత సురేష్, ఉప సర్పంచ్ గుగులోతు పద్మ , వార్డు సభ్యులు ధరావత్ బుజ్జమ్మ ,గుగులోతు శ్రీను, గుగులోతు వినోద, పాతులోతు సరోజ , లకావత్ దామోదర్ ,లకావత్ భద్రమ్మ, గ్రామ పెద్దలు బానోతు వెంకన్న, పాతులోతు సూర్య , బానోతు భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన

తిరుమలగిరి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త.

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి మండల కేంద్రం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాబృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు కానిస్టేబుల్ సంజీవ చారి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే కోదాడ షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థిని, విద్యార్థులు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే




షీ టీం కి సమాచారం ఇవ్వాలని చెప్పారు మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారువ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని,ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్, పోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్ ప్రసాద్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోవయ్య, చారి,కృష్ణ,సత్యం, గురులింగం, నాగార్జున విద్యార్థిని, విద్యార్థుల పాల్గొన్నారు.

## కోతుల సమస్యకు వినూత్న పరిష్కారం

మోతె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త.



.మండల పరిధిలోని విభలాపురం గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉండడంతో గ్రామ సర్పంచ్ గుండ్ల చంద్రకళ వినూత్న చర్యలు చేపట్టారు. గ్రామంలో కోతుల సంచారం అధికమై గ్రామ ప్రజలపై దాడులు, పంటల నష్టం జరుగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో కోతుల బెడద నివారణకు కొండముచ్చు ను తీసుకువచ్చి గ్రామంలో ఏర్పాటు చేశారు. కొండముచ్చును గ్రామంలో తిప్పడంతో కోతుల సంచారం తగ్గుముఖం పట్టిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గుండ్ల లక్ష్మారెడ్డి, ముప్పాని నాగిరెడ్డి, వేముల కృష్ణ గౌడ్, జంపాల రమేష్, నిమ్మల శీను, కంకణాల శ్రీను, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు ,తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లకు నూతన రూపం తెచ్చిన లింగంపల్లి సైదులు

జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)

:తనాంచర్ల-నకిరేకల్, జనగామ-సూర్యాపేట జాతీయ రహదారుల కూడలి అర్వపల్లిలోని స్పీడ్ బ్రేకర్లు స్పష్టంగా కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ ఆదేశాల మేరకు పాలకవర్గ సభ్యుడు లింగంపల్లి సైదులు ముదిరాజ్ గ్రామ యువకులతో కలిసి వాటికి వైట్ పెయింట్, రిఫ్లెక్టివ్ రేడియం స్టిక్కర్లు వేశారు.ఈ సందర్భంగా లింగంపల్లి సైదులు మాట్లాడుతూ, "గత సంవత్సరం మా బాబాయ్ లింగంపల్లి శ్రీను రోడ్డు దాటుతుండగా స్పీడ్ బ్రేకర్ కనిపించక కారు వేగంగా రావడంతో ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారు. మా కుటుంబం రోడ్డున పడిపోయే పరిస్థితి వచ్చింది. ఇటువంటి విషాదాలు మళ్లీ జరగకూడదనే బాధ్యతతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం" అని భావోద్వేగంతో తెలిపారు.ప్రయాణికులు, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, "మీ కోసం మీ కుటుంబం ఎదురు చూస్తోంది"



అని సైదులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఈద కోటి ప్రసాద్, లింగంపల్లి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు తప్పనిసరి

తుంగతుర్తి . ఫిబ్రవరి 18. ప్రభాతవాష్టట్టాదారు



పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు ఫార్మం రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని ఏడిఏ రమేష్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలే~రులతో మాట్లాడుతూఫార్మరరిజిస్ట్రేషన్ పట్టాదారు పాసు బుక్ కలిగిన ప్రతి రైతు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు పొందాలంటే రైతులు ఫార్మరరిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అన్నారు. రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోకోనే ప్రతి రైతు వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద కానీ మీసేవ కేంద్రాల వద్ద కానీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అన్నారు. యూనిక్ ఐడి నెంబర్ ను తీసుకోవాలని సూచించారు. రైతు రిజిస్ట్రేషన్ కోసం కావలసిన పత్రాలు. పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ఆధార్ కార్డుకు లింకు ఉన్న ఫోన్ నెంబర్ తీసుకువెళ్లాలని సూచించారు. నేటి నుంచి ఈనెల 27 వ తేదీ చివరి తేదీ అని తెలిపారు. రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో తప్పనిసరిగా ఏఈఓ,జిపిఓ ,పంచాయతీ కార్యదర్శి ఉండాలని తెలిపారు.

## బి ఆర్ ఎస్ నాయకుడి దశదిన కర్మకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ హాజరు

జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):



తెలంగాణ ఉద్యమ నేత, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మన్నే లక్ష్మి నర్సయ్య యాదవ్ దశదిన కర్మకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ హాజరయ్యారు. పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను ఆత్మీయంగా ఓదార్చారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ జడ్పీటీసీ దావుల వీర ప్రసాద్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేశ్ గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, పి. యుగంధర్, బొడ్డు రామలింగయ్య, సర్పంచులు కర్నాటి వెంకన్న, నున్న యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు తప్పనిసరి

తుంగతుర్తి . ఫిబ్రవరి 18.ప్రభాతవార్త.



పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు ఫార్మరరిజిస్ట్రేషన్ చేయిం చు కోవాలని ఏడిఏ రమేష్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడ ~తూఫార్మరరిజిస్ట్రేషన్ పట్టాదారు పాసు బుక్ కలిగిన ప్రతి రైతు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు పొందాలంటే రైతులు ఫార్మరరిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అన్నారు. రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోనే ప్రతి రైతు వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద కానీ మీసేవ కేంద్రాల వద్ద కానీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అన్నారు. యూనిక్ ఐడి నెంబర్ ను తీసుకోవాలని సూచించారు. రైతు రిజిస్ట్రేషన్ కోసం కావలసిన పత్రాలు. పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ఆధార్ కార్డుకు లింకు ఉన్న ఫోన్ నెంబర్ తీసుకువెళ్లాలని సూచించారు. నేటి నుంచి ఈనెల 27 వ తేదీ చివరి తేదీ అని తెలిపారు. రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో తప్పనిసరిగా ఏఈఓ,జిపిఓ ,పంచాయతీ కార్యదర్శి ఉండాలని తెలిపారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందాం

**చౌటుప్పల్ ,ఫిబ్రవరి 18ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధిని చేసుకుందామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ ముగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చైర్మన్గా ఎన్నికై తొలిసారి తన ఛాంబర్ లో బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈనెల 16న చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలను బహిష్కరించి ప్రమాణస్వీకారం చేయని టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఊదరి యాదయ్య, కొయ్యడ శేఖర్, ఇందిరా, బిజెపికి చెందిన పోలేపల్లి లక్ష్మి ఆలే శ్రీలత, బుడ్డ సురేష్ లు కౌన్సిలర్లుగా మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన



చైర్మన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీలకతీతంగా ప్రతి సభ్యులు తమకు సహకరించాలని కోరారు. కాగా అనంతరం నూతన చైర్మన్ ముగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ తో పాటు కౌన్సిలర్లను చౌటుప్పల్ లైన్స్ క్లబ్ తో పాటు పట్టణ ప్రముఖులు శాలువాలు బొకేలు అందించి ఘనంగా సత్కరించారు.

## బీసీ సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

**.మిర్యాలగూడ, ఫిబ్రవరి 18ప్రభాతవార్త**

రాష్ట్రాల్లోని బీసీల ఐక్యత, ఆత్మగౌరవం, అధికారమే ధ్యేయంగా భారత చైతన్య యువజన పార్టీ (బీసీవైపీ) అధినేత రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 22న అమరావతిలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న పూలే, అంబేడ్కర్మండల్, కర్పూరీ ప్రాంగణంలో బీసీ సింహ గర్జన నిర్వహించనున్నట్లు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు బొడ్డు వెంకన్నయాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ లోని జ్యోతిరావుపూలే భవన్ లో ఈ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో, చట్టసభల్లో 44శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రాజధాని ప్రాంతంలో బీసీ కులాలకు వెయ్యి ఎకరాలు కేటాయించాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. బీసీ సింహ గర్జనకు ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి, జయప్రదం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మురళి యాదవ్,సామాజికవేత్త డాక్టర్ రాజు, రాపోలు సత్యనారాయణ, కొండా రాంబాబు, సురేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బోయపల్లి రవీంద్ర గౌడ్, అనిల్ కుమార్ గౌడ్, దాసరాజు జయరాజ్ ముదిరాజ్, విద్యార్థి నాయకులు వేణుమాధవ్, నవీన్ బీసీవై పార్టీ పీఏసీ మెంబర్ బొడ్డు వెంకన్న యాదవ్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన దైద రవీందర్

**రామన్నపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దొడ్డి మారయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుధవారం మారయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తక్షణ సాయం కింద 5000 రూపాయలు బాధిత కుటుంబానికి అందించారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర జానారెడ్డి, తుర్కపల్లి సర్పంచ్ పిచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ మల్లయ్య జె వెంకన్న, ప్రశాంత్, జానయ్య, సూరయ్య, యాదగిరి, శంకర్, వెంకటాచారి, సాలయ్య, కృష్ణ,నరసింహ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించవద్దు

**వలిగొండ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**



మండలంలోని నాగారం గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని గ్రామ యువత బెల్ట్ షాపు నిర్వాహకులకు నచ్చ చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తుండగా యువత మద్యానికి బానిసై జీవితాలను కోల్పోతున్నారని, కుటుంబాలు ఆగమైతున్నాయని వెంటనే గ్రామంలో బెల్ట్ షాపులను నిలిపివేయాలని నిర్వాహకులను కోరారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే గ్రామ యువత కఠిన చర్యలు తీసుకొని నిర్వాహకులకు తగిన బుద్ధి చెబుతామని నిర్వాహకులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**బీబీనగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక పార్టీ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా పార్టీ నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లు పేర్కొన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సొంత నిధులతో చేపట్టిన బొల్లేపల్లి కాల్వలో గుర్రపు డెక్క తొలగింపు పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువలో గుర్రపు డెక్క ఆకు పెరగడంతో ఆయకట్టు పొలాలకు నేటి ప్రవాహం అంతరాయం ఏర్పడడంతో ఆకులు తీసి రైతులకు చివరి ఎకరం వరకు నీరు అందేలా చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, రాముని గుండ్ల తండా సర్పంచ్ గోపి నాయక్, ఉమ్లా నాయక్, రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలను నిఖిల్ రెడ్డి, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని మహిళలు సద్వినియం చేసుకోవాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



:మహిళల కోసం ఏర్పాటు చేసిన టైలరింగ్ వృత్తి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో కీసర కు చెందిన గీతాంజలి కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కటింగ్, టైలరింగ్, వృత్తి శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి వార్డు సభ్యులు దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, తూర్పునూరి రవి, జక్కి నగేష్ రక్తని పూర్ణిమ కుమార్, పొట్ట మంగమ్మ, గుంటి మీది విజయలక్ష్మి ్ర, గీతాంజలి కళాశాల బృందం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## సామాన్యుడిలా టీ దుకాణంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ప్రజలతో మమేకమవుతూ ఎమ్మెల్సీ నెల్లికంటి కంటి సత్యం పట్టణంలోని ఓ సాధారణ టీ దుకాణంలో టీ తాగుతూ కనిపించారు. ఎటువంటి హంగులు, ఆటంబరాలు లేకుండా సామాన్యుడిలా కూర్చొని టీ తాగుతూ స్థానికులతో చర్చించడం అక్కడివారిని ఆకట్టుకుంది. ప్రజా ప్రతినిధిగా ఉన్నప్పటికీ ప్రజల మధ్య ఉండాలని తన ఉద్దేశమని ఈ సందర్భంగా సత్యం పేర్కొన్నారు. టీ తాగుతూ స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. పట్టణంలో నీ నిరుద్యోగ యువత సమస్య, పరిశ్రమల కాలుష్యంవల్ల అనారోగ్య పాలవుతున్నారని , రోడ్ల దుస్థితి సమస్య ఇబ్బందులపై పలువురు నివేదించగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.పదవి ప్రజల సేవ కోసం మాత్రమే నని ప్రజల మధ్యన ఉంటేనే వారి కష్టాలు తెలుస్తాయని సత్యం వాఖ్యనించారు. టీ దుకాణం వద్ద సాధారణంగా కూర్చొని ఉండటం చూసిన స్థానికులు ఆయన సరళతను ప్రశంసించారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బద్దుల సుధాకర్ యాదవ్, రెహమాన్ ఉన్నారు.

## డైమండ్ జువెల్లర్స్ లో ఎస్ డబ్ల్యూఏ డైమండ్ రింగ్ ప్రదర్శ"ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి, 18, ప్రభాతవార్త:**



పట్టణంలోని డైమండ్ జువెల్లర్స్ నందు గిన్నిస్ రికార్డు కలిగిన 24679 డైమండ్స్ తో కూడి ఎస్ డబ్ల్యూఏ డైమండ్ రింగ్ ప్రదర్శనను సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలకు అందుబాటు ధరలో బంగారు ఆభరణాలు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ వుల్లా, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, జ్యోతి కరుణాకర్, నాగులపాటి వాసు, బైరబోయిన శ్రీనివాస్, ఫరూక్,బండారు పద్మ, షోరూం నిర్వాహకులు తెడ్ల పురుషోత్తం, పొలిశెట్టి శ్రీనివాస్,రాచకొండ శ్రీనివాస్, సిటి యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ నుంచి తప్పిపోయిన వ్యక్తి

**చౌటుప్పల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



మండలం ఎల్లగిరి క్రాస్ రోడ్ వద్ద గల శ్రీ మహాదేవ్ రాజస్థాన్ హోటల్ నందు పనిచేస్తున్న పన్నారం (20) రాజస్థాన్ చెందిన వ్యక్తి హుటల్ లో విధులు నిర్వహిస్తూ మంగళవారం రాత్రి అతని సోదరుడు ముఖేష్ పటేల్ తో పాటు నిద్రకు ఉపక్రమించారు. బుధవారం ఉదయం నిద్ర లేచిన పన్నారం సోదరుడు ముఖేష్ పటేల్ కు కనిపించకపోవడంతో సమీప పరిసరాలను వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పన్నారం సోదరుడు ముఖేష్ పటేల్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఉపేందర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రకృతి పరిరక్షణతోనే మానవాళి మనుగడ

### ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్



**నేరేడుచర్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** ప్రకృతి పరిరక్షణతోనేమానవాళి మనుగడ ముడిపడి ఉందని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ మాస్టర్ ట్రైనర్ కొత్తా లక్ష్మణ్ పేర్కొన్నారు. బుధవారం పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎకో క్లబ్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ,ప్రకృతి వనరుల సద్వినియోగం,పారిశుద్ధ్య నిర్వహణ ఆవశ్యకత తదితర అంశాలపై ఇంపాక్ట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రతిఒక్కరు పర్యావరణ హితానికై పాటుపడాలని అన్నారు. కుటుంబంలోని ప్రతివ్యక్తి విధిగా ఒక మొక్క అయినా నాటి ప్రకృతిని పర్యావరణాన్ని సంరక్షించేలా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు, పరిసర గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఇంపాక్ట్ సభ్యులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు పాఠశాల ఎకో క్లబ్ ఇన్చార్జి ఎం జానకి రాములు ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ ఎన్ నరసింహారావు బి బికోజి ఎం యాదగిరి కే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సమస్య ఏదైనా సత్వర పరిష్కారం చేస్తా సర్పంచ్ నీమానాయక్

**పాలకీడు ఫిబ్రవరి, 18, ప్రభాతవార్త**



శూన్యపహాడ్ గ్రామసర్పంచ్ నీమా నాయక్ తన సొంత ఖర్చులతో శూన్యపహాడ్ గ్రామం లో మంచి నీరు అవసరం కాగా తక్షణమే స్పందించి బుధవారం మంచినీటి బోరు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశ్య, మాజీ సర్పంచ్ బీఖ్య, గ్రామ ఉప సర్పంచ్ నాగు, వార్డు సభ్యుడు దేశ్య, వస్య , రతన్ సింగ్, మీట్య, సైద, జాను, బాలు, రామ , అమ్రు, కిషోర్, లోకేష్, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా గిరి ప్రదక్షిణ




**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 18** జిల్లాకే తలమానికమైనటువంటి తెలంగాణ శ్రీశైలం గా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చెరువుగట్టు గిరి ప్రదక్షిణ నిర్వహించారు. అరుణాచలంలో అరుణగిరి ప్రదక్షిణ ఎంత ప్రాముఖ్యత కలిగినదో చెరువుగట్టు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ గిరి ప్రదక్షిణ కూడా అంతే ప్రాముఖ్యత కలిగినదని ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ధర్మచార్య సంపర్క విభాగం ప్రముఖ్ ఉంధ్యాల ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రతి నెల అమావాస్య రోజు రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో విశ్వహింద పరిషత్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## విలేజ్ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులను సత్కరించిన డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

**దేవరకొండ, పిబ్రవరి 18, ప్రభాత వార్త :**

విలేజ్ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులను సత్కరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్. దేవరకొండ పట్టణంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం దాని పర్యావసనాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలో పాల్గొన్న అందరికీ మెమొంటోళ్లు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువులను నివారిస్తూ సహజమైనటు వంటి వస్తువులను వాడాలని పిలుపునిచ్చారు.ప్లాస్టిక్ వస్తువులు వాడడం వల్ల అనేక రోగాలకు దారి తీస్తుందని అదేవిధంగా మనం మన చుట్టుపక్కల పరిశుభ్రత పాటించి పర్యావరణ పరిరక్షణ లో అందరూ భాగస్వామ్యం



వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చల్లటి భాస్కరాచారి, డాక్టర్ లావుడియా భాష నాయక్,రెడ్డి కోటేశ్వరరావు,పున్న బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతి సామరస్యాల పరిరక్షణలో పీస్ కమిటీలదే కీలకపాత్ర

### కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్

**కట్టంగూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త,** కట్టంగూరు మండలం మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనమని, ఇక్కడి సంస్క ృతిని కాపాడు కోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ అన్నా రు. నేరరహిత సమాజ స్థాపనలో పీస్ కమిటీ సభ్య లు పోలీసులకు, ప్రజలకు మధ్య బలమైన వారధిలా నిలవాలని పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పీస్, వెల్ఫేర్ కమిటీ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యస్.ఐ. రవీందర్ మాట్లాడుతూ రాబోయే పండుగలను అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా పీస్కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా సోషల్మీడియా వేదికగా మతపరమైన ఉద్రిక్తతలు రేకెత్తించేలా, ప్రజలను భయాందోళనకు గురిచేసేలా



వచ్చే అసత్య ప్రచారాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండా లన్నారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ప్రజలకు వాస్తవాలను వివరించడంలో సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ లో, పోలీస్ సిబ్బంది, ఫిరోజ్ ఖాన్, జాఫర్ ఖాన్, సలీం, గౌస్, పాషా, మహమ్మద్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలో భాగంగా గ్రామాలను సందర్శించిన గ్రూప్ వన్ ఆఫీసర్లు

**పెద్ద అడిశర్లపల్లి,18 ఫిబ్రవరి ప్రభాతవార్త:**



శిక్షణలో ఉన్న గ్రూప్ వన్ ఆఫీసర్లు ఫీల్డ్ విజిట్ లో భాగంగా నల్లగొండ జిల్లా పీఏ పల్లి మండలంలోని రంగారెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో పర్యటించారు, రంగారెడ్డిగూడెం గ్రామంలో రెండు రోజులు పర్యటించి గ్రామంలోని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పని తీరు గురించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్. చంద్రమోళి వారికి వివరించారు, గ్రూప్ వన్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల పనితీరుని పరిశీలించడంతో పాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గ్రూప్ వన్ ఆఫీసర్లు నర్ర శ్రీజ రెడ్డి, అక్కినపల్లి రంజిత్ రెడ్డి,నరేగే స్వామి, దోమటి ప్రవీణ్ కుమార్, వై సుష్మాత్ రెడ్డి, గుడెల్లి సృజనలు పర్యటించారు.వారి వెంట స్థానిక సర్పంచ్ యెల్గూరి జయమ్మ భాస్కర్ రెడ్డి, ఏపీవో శ్రీనివాస్ పంచాయతి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు,

## దాడి చేసిన వారిపై కేసు నమోదు

**హుజూర్ నగర్ క్రైమ్, ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తమకు ఓట్లు వేయలేదని దాయాది కుటుంబ పై దాడి చేసిన ఘటన పట్టణంలోని మాధవరాయిని గూడెం లో జరిగింది. బుధవారం ఎస్ ఐ బండి మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని 1 వార్డులో గెలుపొందిన మోదాల కోటేశ్వరి మంగళవారం రాత్రి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కాలనీలో నడుస్తుండగా మోదాల లింగయ్య ఇంటికి సమీపంలోకి రాగానే ఎన్నికల్లో తమకు ఓటు వేయలేదంటూ లింగయ్య ఇంట్లోకి జొరబడి అతని కుటుంబసభ్యులను కర్రలతో, రాళ్ళతో దాడి చేసినట్లు చెప్పారు.ఈ దాడిలో గాయపడిన లింగయ్య , కనకమ్మ , ప్రశాంత్, లక్ష్మీనారాయణ, ఉదయ్లను స్థానికులు హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు .

## మైనర్ బాలికపై దాడి యత్నం

### నిందితుడిపై చర్యలు తీసుకోవాలని తండ్రి ఫిర్యాదు

### కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన పోలీసులు

**మోత్కూర్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):** మోత్కూర్ పట్టణంలో పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికపై లైంగిక దాడి యత్నం జరిగిన ఘటన తీవ్ర ఆందోళన కలిగించింది. తన కుమార్తెపై అత్యాచారానికి యత్నించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత బాలిక తండ్రి మోత్కూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, తన కుమార్తె మోత్కూర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. మండలంలోని ముషిపట్ల గ్రామానికి చెందిన భూషపాక భాను అనే వ్యక్తి కొంతకాలంగా ప్రేమ పేరుతో ఆమెను వేధిస్తూ, స్కూలుకు వెళ్లే సమయంలో తరచూ అడ్డగించి ఇబ్బంది పెడుతున్నడని ,ఈ విషయాన్ని బాలిక కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో గ్రామ పెద్దల సమక్షంలో నిందితుడిని పిలిపించి మందలించారు. ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించినప్పటికీ, అతను వేధింపులు ఆపకపోగా మరింత రెచ్చిపోయాడని తండ్రి ఆరోపించారు.ఇదే నెల 16వ తేదీ శివరాత్రి పండుగ అనంతరం సోమవారం, ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి నిందితుడు ఇంట్లోకి చొరబడి బాలికపై అత్యాచారానికి యత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలిక ప్రతిఘటించడంతో ఆమె మెడ నులిమి హత్య చేయడానికి ప్రయత్నించాడని, దీంతో బాలిక ప్రాణాపాయం నుంచి తప్పించుకుందని తెలిపారు. ఈ ఘటన తర్వాత తమ కుమార్తె ప్రాణాలకు ముప్పు ఉందని, కుటుంబానికి రక్షణ కల్పించాలని బాధిత తండ్రి పోలీసులను కోరారు. ఈ విషయంపై మోత్కూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు స్పందిస్తూ, బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని తెలిపారు. నిందితుడిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టినట్లు, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ ఘటన స్థానికంగా కలకలం రేపగా, మైనర్ బాలికల భద్రతపై మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బిజెపి నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే సమక్షంలో వార్డ్ మెంబర్ చేరిక

**ఆత్మకూర్ యం ఫిబ్రవరి 18 ప్రభాత వార్త.** ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో 13వ వార్డుకు చెందిన బిజెపి వార్డు సభ్యుడు రాగటి మచ్చగిరి గౌడ్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పనులకు ఆకర్షితులై ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో బుధవారం నాడు ఆయన నివాసంలో చేరారు. అనంతరం ఆత్మకూర్యం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ నగేష్ నాయకులు తొండలనీలు నరేష్ జిల్లాల శేఖర్ రెడ్డి గుండ గాని ఐలయ్య మల్లేశం జిల్లాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చి దిద్దుతాం

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**



రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్, 41 వ డివిజన్ లలో సుమారు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పార్కుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణంలోని పార్కులన్నీటిని మోడల్ పార్కులుగా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఉన్నట్లుగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా మన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్, తాగునీటికి అత్యంత ప్రాధన్యత ఇవ్వడం జరుగుతుందని, పట్టణానికి 24 గంటలు మంచినీటి సరఫరా ఉండేలా లతీఫ్ షాబ్ గుట్ట వద్ద ఇదివరకే తాగునీటి సరఫరాకు శంకుస్థాపన చేయడం జరిగిందని, శానిటేషన్ విషయమై ఇకపై పట్టణంలో ఆకస్మిఖ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మేయర్, డిప్యూటీ మేయర్ తో సహా కార్పొరేటర్లు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. లో వోల్టేజ్ సమస్యను తొలగించేందుకు పట్టణం చుట్టూ సబ్స్టేషన్ల నిర్మాణం తో పాటు, లైన్ల షిఫ్టింగు వంటివి చేపట్టామని ,900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, బొట్టుగూడ మాదిరిగానే మరికొన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తామని, 20 కోట్ల రూపాయలతో చేపట్టిన న్యాక్ భవనం నిర్మాణంలో ఉందని, 84 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాన్ని పూర్తి చేయడం జరిగిందని, ఎస్ఎల్ బీసీ సొరంగం లైనింగ్ పనులు నిన్నటి నుండి ప్రారంభ మయ్యాయని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సాగునీటిని అందిస్తున్నామని, లతీఫ్ షాబ్ గుట్ట ,బ్రహ్మంగారి గుట్టకు ఘాట్రోడ్ల నిర్మాణం ,ఔటర్ రింగ్ రోడ్డు, 8 సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, పట్టణాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తామని, రాబోయే రెండు సంవత్స రాలలో స్మార్ట్ సిటీ ఎలా ఉంటుందో చూపిస్తా మని తెలిపారు. అంతేకాక పారిశ్రామికంగా నల్గొండ ను అభివృద్ధి చేసి పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దామని, అన్ని కాలనీలలో పార్కులు, రోడ్లు, డ్రైనేజీ అన్ని వసతులతో అభివృద్ధి చేస్తామని, సమస్యలను ప్రజలు సమస్యలను మేయర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇకపై నల్గొండ పట్టణం ప్రశాంతతకు మారుపేరుగా ఉండేలా రౌడీయిజం, గంజాయిజల పై ఉక్కు పాదం మోపుతామని , పేదవాడి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్కుల అభివృద్ధికి పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం అభినంద నీయమని అన్నారు. పార్కుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదంతో పాటు, వాకింగ్ ట్రాక్లు ఏర్పాటు చేయడం సంతోషమని, దీనిని ఆదర్శంగా తీసుకొని ఇతర మున్సి పాలిటీలో సైతం అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని ,అలాగే నల్గొండలో తాగునీరు, శానిటేషన్ ,డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం బాగున్నాయని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణవాసులు సేదదీరేందుకు పార్కులు ఉపయోగపడతాయని, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పార్కుల నిర్వహణలో భాగస్వాములు కావాలని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో కూడుకొని ఉందని, నాణ్యమైన విద్య ,అహ్లాదకరమైన వాతా వరణంలో అందించడంలో ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ లో శానిటేషన్ హై జీన్ ముఖ్యమని, అందువలన ప్రజలు బయట ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని ,వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నల్గొండలో ఉష్ణోగ్రతల ను దృష్టిలో ఉంచుకుని ఎండ వేడిని తగ్గించేందుకు పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నల్గొండను రాష్ట్రంలోనే ఉన్నత కార్పొరేషన్ గా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో పార్కుల్లో అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, ప్లేగ్రౌండ్ ఆట వస్తువులు, సుందరీ కరణ, పార్కులకు వచ్చిన వారు సేద తీరేందుకు అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, చెత్త రహిత కార్పొరేషన్ గా నల్గొండ ను అభివృద్ధి చేయాలన్నదే మంత్రి ఉద్దేశమని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ మహమ్మద్, కార్పొరేటర్లు వేదశ్రీ, సాయి ,కేసాని వేణుగోపాల్ రెడ్డి తదితరులు మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, స్థానికులు నేతి రఘుపతి, ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి ఉన్నారు.

# పి.ఎ.సి.ఎస్ కేంద్రం ద్వారా రైతులకు పారదర్శకంగా పంపిణీ చేయాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డిసిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి**



**రామన్నపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మండలంలో రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉంచి,ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా పారదర్శకంగా అందించాలని, రైతులను అయోమయానికి గురించేసే యాపును ఎత్తివేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సి.పి.ఎం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసిల్దార్ లాల్ బహుదూర్ కు మరియు మండల వ్యవసాయ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం యూరియా విక్రయాన్ని యాప్ లో పెట్టడంతో డీలర్లు దగ్గరి వారికే విక్రయిస్తుండడంతో సాధారణ చిన్న, సన్న కారు రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. మండలంలో సుమారుగా 15 వేల యూరియా బస్తాలు అవసరం పడతాయని, కలుపు తీసే వ్యవధి కూడా అయిపోతుందని, ఇంకా పది రోజులు దాటితే యూరియాతో కూడా అవసరం ఉన్నదని అన్నారు. వెంటనే అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని సింగిల్ విండోలో రైతులకు యూరియా అందుబాటులో ఉంచి పారదర్శకంగా పంపిణీ చేయాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, భావండ్లపల్లి బాలరాజు శానకొండ రామచంద్రం, పల్లె సత్యం, వేముల మల్లేశం, కన్నెబోయిన రాజా లింగం, తాటిపాముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది.

**.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**

**వలిగొండ ఫిబ్రవరి 18 ప్రభాత వార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 54 మంది ఆడపడుచులకు ఇటీవల కాలంలో పెళ్లిళ్లు కాగా ప్రభుత్వ కానుకగా అందించే కల్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు నిరాశ చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, సామ రామ్ రెడ్డి , పడమటి మమత, రేసు బుచ్చిరెడ్డి, దేశబోయిన బాలస్వామి, ఆవుల నరసింహ, నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని లింగయ్య, బత్తిని సహదేవ్, పబ్బు ఉపేందర్ బోస్, గరిసే రవి, చెరుకు శివయ్య, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, సయ్యద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి బ్యాంకులు సమన్వయంతో కృషి చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లాలో బ్యాంకులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాల అమలుకు మరింత ప్రాధాన్యతనిస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రధాన జిల్లా బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 2025 వరకు వివిధ రంగాల్లో బ్యాంకులు సాధించిన పురోగతిపై సమగ్రంగా సమీక్షి ంచారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి మొత్తం రూ.6717.56 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష ్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 5966.30 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు ప్రధాన జిల్లా బ్యాంకు మేనేజర్ కె. శివరామకృష్ణ తెలిపారు. ఇది మొత్తం లక్ష ్యంలో 88.82 శాతం సాధనగా ఆయన వివరించారు. ప్రాధాన్యతా రంగానికి రూ.5392.22 కోట్ల రుణ ప్రణాళిక ఉండగా, ఇప్పటివరకు రూ.4219.15 కోట్ల రుణాలు మంజూరు చేయడం ద్వారా 78.25 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడించారు. గ్రామీణాభివృద్ధి శాఖ బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ.611.18 కోట్ల రుణ లక్ష ్యంగా నిర్ణయించగా, రూ.502.97 కోట్ల రుణాలు మంజూరు చేయడం ద్వారా 82.3 శాతం సాధన నమోదైంది. అదేవిధంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా రూ .104.08 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఉపాధి కల్పన పథకం, విశ్వకర్మ పథకం, స్వనిధి పథకం, జన భద్రత పథకాల లక్ష్యాలను బ్యాంకులు సమయానికి పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో స్వయం ఉపాధి, సూక్ష ్మ పరిశ్రమలు, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ రుణాల మంజూరులో వేగం పెంచాలని సూచించారు. సమావేశం అనంతరం 2026-27 సంవత్సరానికి సంబంధించి జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు రూపొందించిన సాధ్యాసాధ్యాల ఆధారిత రుణ ప్రణాళిక పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ ప్రణాళిక ఆధారంగా జిల్లాలో వివిధ రంగాల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక అవకాశాలను అంచనా వేస్తారు. 2026-27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో సూక్ష ్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు రూ.1182.52 కోట్లు, విద్యా రుణాలకు రూ.22.57 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.90.34 కోట్లు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.28.58 కోట్లు కలిపి మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ.6337.71 కోట్ల ఆర్థిక అవకాశాన్ని అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ప్రధాన అధికారి రవీందర్, భారతీయ రిజర్వు బ్యాంకు సహాయ ప్రధాన అధికారి లక్షీ ్మ శ్రావ్య, జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు జిల్లా అభివృద్ధి మేనేజర్ రవీందర్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా మేనేజర్ రమేష్, ప్రధాన జిల్లా బ్యాంకు మేనేజర్ కె. శివరామకృష్ణ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కోదాడ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి...



**కోదాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

కోదాడ పట్టణ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్మన్, పాలకవర్గానికి సూచించారు. బుధవారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబును వేదిక సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే, శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని సమస్యలను క్రోడీకరించి తాము ఎన్నికల ముందు పీపుల్స్ ఏజెండాను అభ్యర్థుల ముందు ఉంచామన్నారు. ముఖ్యంగా కోదాడ పట్టణంలో పారిశుద్ధ్యలోపంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, తక్షణమే సదరు సమస్యను పరిష్కరించాలని కోరారు. వార్డులలో మౌలిక సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పందిరి నాగిరెడ్డి, డిఎన్ స్వామి, రాపర్తి రామ నరసయ్య, కోటయ్య, బిక్షం, ముత్తవరపు రామారావు, జి ఎల్ఎన్ రెడ్డి, ఎస్ఎస్ రావు, ధనమూర్తి,హరి కిషన్ రావు, బాబు పాల్గొన్నారు.

## సబ్సిడీ యంత్రాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**మునగాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ సబ్సిడీపై రైతులకు అందించే యంత్రాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సరిత అన్నారు, బుధవారం వ్యవసాయ శాఖ కార్యాలయం లో 202526 సంవత్సరానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా తైవాన్ స్ప్రేయర్స్ పంపుల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు, ఆమె తైవాన్ స్ప్రేర్ పంపులను అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీ పై రైతులకు అందించే పనిముట్లకి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 19 నుండి 28వ తేదీ వరకు మండల పరిధిలోని గ్రామాల వారీగా స్థానిక రైతులు రైతు గుర్తింపు కార్డులకు తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.సంబంధిత రైతులు తమ యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, స్మార్ట్ ఫోన్ తో సంబంధిత ఏఈఓ లను సంప్రదించి తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మునగాల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ఏఈఓ మహిత, రైతులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జయపాల్ రెడ్డి, అన్నెం నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారి తనిఖీ

**చండూరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**



జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ,జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా గుణాత్మక విద్యను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. టిఎల్ఎమ్‌తో విద్యబోధన జరగాలని అన్నారు. కస్తూరిబా పాఠశాలలో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ వినూత్నమైన పద్ధతుల్లో విద్యార్థులకు ఎక్కువగా అర్థమయ్యే రీతిలో ఆధునిక పద్ధతిలో బోధించాలని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకంఅమలుతీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్‌రెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లి యాదగిరి పాల్గొన్నారు.

## టీనేజ్ లో తీసుకునే నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయి




**తుర్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ టీనేజ్ లో తీసుకునే నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్ ,జూనియర్ కళాశాలలో వీడ్కోలు పార్టీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీనేజ్లో విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని, రాబోవు కాలంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, రోజా, మహేష్, నవనీత, సునీత, సత్య సిద్ధాంతిని ,సరిత, చంద్రారెడ్డి ,నవీన్, కార్తీక్ ,రమణ, భవాని ,మధు, సునీల్, రమేష్ రెడ్డి, శివరంజని, అరవిందు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**తుర్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నిత్యం విద్యార్థులుగా పాఠశాలలో చదువును అభ్యర్థించే విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధనలు చేశారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు డి. ప్రవీణ్ మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల వల్ల పిల్లల్లో చైతన్యం పెంపొందుతుందని ,వివిధ రకాల హోదాలు బాధ్యతలో విద్యార్థులు తమ ప్రతిభను రాణించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీ విద్య, తిరుపతి రెడ్డి ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గుట్టకు చేరిన అఖండ జ్యోతి యా త్ర



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త ) :**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం అఖండ జ్యోతి యాత్ర యాదిగిరి గుట్టకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానికులు భక్తులు ఈ జ్యోతి యాత్రకు అపూర్వమైన ఘన స్వాగతం పలికారు. అఖండ జ్యోతి యాత్రలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్వామి అమ్మవాలను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. గత వారం రోజుల నుండి అఖండ జ్యోతి యాత్ర హైదరాబాద్ నుండి బయలుదేరి యాదగిరిగుట్టకు మంగళ వాయిద్యాల మధ్య భాజ భజంత్రీల మధ్య స్థానికుల జై నరసింహ జయ జయ నరసింహ అను నినాదాల మధ్య స్వామి అమ్మ వాళ్ళ అఖండ జ్యోతి యాత్ర యాదగిరిగుట్టకు చేరుకోవడం ఎంతో సంతోషదాయకమని భక్తులు స్థానికులు అభిప్రాయ పడ్డారు . ఈ కార్యక్రమంలో స్థానికులు భక్తులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల నాయకుడు బొల్ల సిద్ధారెడ్డి



**రాజాపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

స్వాతంత్ర సమరయోధులు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాజపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన బోల్ల సిద్ధారెడ్డి సంస్మరణ సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి మాజీ మంత్రి మోత్కుల్ నర్సింహులు మాట్లాడుతూ మొదటి ఆంధ్ర మహాసభకు ఆకర్షితులై ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలాదేవి ల స్ఫూర్తితో ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేయటంలో కీలక భూమిక పోషించారని ఈ ప్రాంతంలో జరిగినటువంటి అనేక భూ పోరాటాలకు నాయకత్వం వహించినటువంటి నాయకుడని వారి అడుగుజాడల్లో నేటి యువత కొనసాగాలని అన్నారు ఈ సంతాప సభలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాజీ ఎంపీపీలు బుచ్చిరెడ్డి వీరారెడ్డి జిత్త మధుసూదన్ రెడ్డి సింగరేణి మాజీ చైర్మన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు జిల్లా సహాయ కార్యదర్శి దూలగాని సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ చిగుళ్ల లింగం కొల్లూరి రాజయ్య సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు ఇంజయ్ హేమలత మూలపోచయ్య వారి కుటుంబ సభ్యులు బోల్ల కొండల్ రెడ్డి తదితరులు పాల్గొని సంతాపం తెలియజేశారు ప్రకటన విడుదల చేసిన వారు చిగుళ్ల లింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**తుర్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా నుండి ర్యాలీగా సేవాలాల్ గుట్ట పైకి చేరుకొని బోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. సేవాలాల్ మార్గంలో నడవాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సేవాలాల్ కమిటీ సభ్యులు రమేష్ నాయక్, హనుమంతు నాయక్, దిరావత్ రమేష్ నాయక్ ,మోహన్ బాబు, సర్పంచులు చాడ భాస్కర్ రెడ్డి ,మాలోతు మంగ్తి, గుగులోతు కవిత, గుగులోతు మోతీరాం, భూక్య రాజారాం, వాకుడోత్ సుధాకర్, ధరావత్ రజని, ధరావత్ రమేష్, గుగులోతు ధూప్ సింగ్ ,భూక్య సంతోష్ ,ధరావత్ కమిలి ,బానోతు బులి వీరన్న, ధరావత్ రాజశేఖర్ ,బానోతు సతీష్ కుమార్, గుగులోతు బద్ధు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, బంజారా నాయకులు, లంబడి హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు

## బీర్ల ఫౌండేషన్ తరపున సాయం

**రాజాపేట ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

బూరుగుపల్లి గ్రామానికి చెందిన చిట్యాల నర్సిములు మరణించగా బుధవారం కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఒక నూనె క్యాన్ ను బీర్ల ఫౌండేషన్ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారెడ్డి యాకుబ్ రెడ్డి, జుకంటి వెంకటేష్, మాడిశెట్టి శ్రీనివాస్, ఇప్పల రమేష్, ధర్మ భాస్కర్ రెడ్డి, సుంకరి రాజ్ కుమార్, గజం కర్ణాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ అందజేత

**రాజాపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



రాజాపేట మండలం రఘునాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఎలగందుల వెంకటేష్ తన తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల అవసరం నిమిత్తం 20వేల విలువగల ప్రింటర్ ను బుధవారం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి చందా రమేష్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నరసమ్మ కి అందజేసారు. ఈ సందర్భంగా ఎలగందుల వెంకటేశ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కల్వకుంట్ల కవిత , ఉపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి, జూకంటి కరుణాకర్ చింత కింది శ్రీనివాస్, కీర్తి సరిత, అంగన్వాడీ టీచర్ రజిత లు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్రనాయక్, ఎసిపిలతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేది నుంచి మార్చి16వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం 8605 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ఇందులో 4211మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం, 4394 మంది విద్యార్దులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని, ఇందుకు జిల్లాలో 16పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్దులు నిర్ధేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలురాసే



విద్యార్దులకోసం ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హాల్‌టిక్కెట్ పైన క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారని, తద్వారా ఆ కోడ్‌ను స్కాన్‌చేస్తే సంబంధిత పరీక్ష కేంద్రాల వివరాలను (లోకేషన్) తెలుపుతుందన్నారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురైతే, ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టేలి మానస్ నెం.14416కి ఫోన్ చేస్తే నిపుణులు కౌన్సిలింగ్ ఇస్తారన్నారు. అలాగే విద్యార్దులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కంట్రోల్ రూమ్ నెం: 9550371371 కి ఫోన్ చేయవచ్చున్నారు. పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆదేశించారు. అలాగే పరీక్ష కేంద్రాలవద్ద ఉచిత వైద్యశిభిరాలను ఏర్పాటుచేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు. అలాగే జవాబు పత్రాలను పగడ్బందీగా తీసుకువెళ్లేందుకు పోస్టల్ శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో వ్యవహరించి, పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆయన ఆదేశించారు. కొడకండ్ల, పాలకుర్తి, జాఫర్‌గడ్, నర్మేట్ట దేవరుప్పల రూట్లలో ఎక్కువ బస్సులు నడపాలన్నారు. గతఅనుభవాలను దృష్టి పెట్టుకుని పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలని, జాగ్రత్తగా వ్యవహరించాలని, పరీక్షలను విజయవంతం చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులకు సూచించారు. డిసిపి రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద నిబందనల మేరకు 144 సెక్షన్ ఏర్పాటుతో పాటు ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు తీసుకొని వెళ్లె సమయంలో బందొబస్తు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్‌రెడ్డి, విద్యుత్, విద్యాశాఖ, మెడికల్, సంబంధిత శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతంగా ఎన్‌డీఆర్‌ఎఫ్ మాక్‌డ్రిల్

**విపత్తుల సమయంలో జాగ్రత్త చర్యలపై అవగాహన**

జనగామ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

అకాల వర్షాలు, విపత్కర పరిస్థితుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపైన ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ప్రజల్లో విపత్తులపట్ల అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతో హైదరాబాద్‌కు చెందిన 10వ బెటాలియన్ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్‌ఎఫ్) బృందం ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ ముఖేష్ కుమార్, సెకండ్ ఇన్‌చార్జ్ ఏఎస్సై రొడ్డా మద్దిలెట్టి బృందంలోని హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ ఇతర సిబ్బంది అలాగే జిల్లా మెడికల్‌కాలేజ్ బృందం, జిల్లా అగ్ని మాపాకశాఖ అధికారులు అకాలవర్షాలవల్ల వరదలు సంభవించినప్పుడు ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలి, తక్షణమే ఎలా స్పందించి ఎలా బయట పడాలి అనే తదితర అంశాలపైన బుధవారం జిల్లాకేంద్రంలోని నెల్లుట్ల చెరువు వద్ద మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కుండపోతగా



వర్షాలు కురిసి వరదలు సంభవించినప్పుడు ప్రజలు భయపడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అలర్ట్ గా ఉండాలని వరదల్లో చిక్కుకున్నప్పుడు ఎలాబయట పడాలో తెలుసుకునేందుకు ఈమాక్ డ్రిల్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో విపత్తు నివారణలో భాగంగా ప్రాణనష్టాలను నివారించడంలో ఎన్‌డీఆర్‌ఎఫ్, మెడికల్, ఫైర్ అధికారులపాత్ర కీలకమన్నారు. అనంతరం ఎన్‌డీఆర్‌ఎఫ్, మెడికల్ బృందం, వరదల్లో చిక్కుకున్న ప్రజలు ఎలా బయటపడాలి, ఈత వచ్చినవారు, అలాగే ఈతరాని వారు ఎలాంటి ట్రిక్స్‌ని పాటించాలి, ఎవరి ప్రాణాలకైనా ముప్పువాటిల్లితే వారిని ఎలాకాపాడాలి, తక్షణమే తీసుకోవలిసిన



చర్యలపైన ప్రాక్టీకల్‌గా చక్కగా వివరించారు. అలాగే అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆ పరిస్థితులను ఎలాఎదుర్కోవాలి, గృహాల్లో గ్యాస్‌వాడకంపట్ల ఎలా జాగ్రత్తగా ఉండాలి అనే అంశాలమీద అగ్నిమాపాక అధికారులు వివరంగా తెలియచేశారు. మాక్‌డ్రిల్ నిర్వహణ వల్ల చాలా అవగాహన కలిగిందని, ఇలాంటి కార్యక్రమాలు భయాలను తొలిగించి తక్షణమే తీసుకోవలిసిన చర్యలను సులభంగా అర్ధం చేసుకునే అవకాశాన్ని కలిగిస్తాయని, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, ఆర్డీవో గోపిరామ్, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు, లింఘాలఘనపూర్ తహసీల్దార్, సీజెఐటీలో జరుగుతున్న ట్రైనింగ్‌లో ఉన్న ఐదు మండలాల సర్పంచ్‌లు(చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, జాఫర్ఘడ్, రఘునాథపల్లి, లింఘాల ఘనపూర్ ) పాల్గొన్నారు.

---

# రంగాయ చెరువుకు బీటల గండం

**-పట్టించుకునే నాధుడు కరువయ్యాడు**

**అంటున్న ఆయకట్ట రైతులు**

**-పాలకులారా**

**పట్టించుకోండి...!అధికారులారా పర్యవేక్షించండి**

నల్లబెల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

నల్లబెల్లి మండలం తోపాటు నర్సంపేట, చెన్నరావుపేట, దుగ్గొండి, మండలాలకు గోదావరి జలాలతో సాగునీరు అందించే రంగాయ చెరువు కట్టకు బీటల గండం పట్టుకుంది. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గోవిందాపూర్ శివారు రంగయ్య చెరువు గురించి తెలియని వారంటూ ఎవరూ లేరు. గత కొంతకాలంగా రంగయ్య చెరువు కట్టపై సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ కరువై కట్టపై పలుచోట్ల బీటలుబారి కట్టంతా శిథిలావస్థకు చేరుకుందని ఆయకట్ట రైతులు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల కట్టపై సుమారు నాలుగు నుండి ఐదు ఫీట్ల కైభారంతో గుంతలు ఏర్పడి ప్రమాద సూచికలు కనిపిస్తున్నాయి. రాబోయే వర్షాకాలం సీజన్లో నీటి ప్రవాహ తాకిడికి ఈ రంగా చెరువు కట్ట పలుచోట్ల బుంగలు పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి రంగాయ చెరువులోకి గోదావరి జలాలను రప్పించి ఆ జలాలతో చివరి ఆయకట్ట వరకు సాగునీరు అందించి అన్నదాతలు మూడు పంటలు పండించే లక్ష్యంతో ముందుకు



సాగుతున్న తరుణంలో ఇలాంటి అందరికీ అన్నం పెట్టే అన్నదాతలకు సాగునీరు అందించే కన్నతల్లి లాంటి రంగాయచెరువు కట్టకి ఇలా బీటలు పడుతున్న పట్టించుకునే నాధుడు కరవడంపై రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు మాట్లాడుతూ పాలకులారా మా రంగాయ చెరువును పట్టించుకోరా..! అధికారులారా మా రంగాయ చెరువు కట్టపై పర్యవేక్షణ ఏది..! అని ఆయకట్ట రైతులు ప్రశ్నిస్తున్నారు.

# ఐఎన్ టియుసి జిల్లా ఉపాధ్యక్షుడుగా రాజేందర్‌రెడ్డి



కొండమల్లేపల్లి, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:

ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షుడుగా కొండమల్లేపల్లికి చెందిన మేకల రాజేందర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌తో కలిసి జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాల్లో ఐఎన్టియుసి అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అసంఘటిత సంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని తెలిపారు. తన ఎన్నికలకు సహకరించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, వెంకట్‌రెడ్డికి, ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డికి, ఎంపీ రఘువీర్‌రెడ్డి జిల్లాలోని ఎమ్మెల్యేలకు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్‌కు జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆలేరు విద్యార్థులు

ఆలేరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :



ఆలేరు పట్టణంలోని జేఎంజే స్కూల్ కు చెందిన బాలురు బాలికల జట్టు నిజాంబాద్ లో జరుగుతున్న సీఎం కప్ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైంది .వీరికి పాఠశాల మార్గదర్శకత్వం వహిస్తూ క్రీడాకారులను ఉత్తేజపరిచి పోటీలకు తీసుకెళ్లారు రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయంతో తిరిగి రావాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

## మదర్ డైరీ పై నీలి నీడలు తొలగాలని ప్రత్యేక పూజలు..

...... రాజాపేట ఫిబ్రవరి 18 ప్రభాతవా



ప్తాడి రైతుల, ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు రావాలని మదర్ డైరీ పై కమ్ముకున్న నీలి నీడలు తొలగిపోవాలని శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని వేడుకున్నట్లు మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రైతుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించేలా, పూర్వ వైభవం మదర్ డైరీ కి వచ్చేలా, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కలుస్తున్న మదర్ డైరీ పాలకుల విన్నపాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని మదర్ డైరీ కష్టాలు తొలిగేలా నిధులు అందించాలని భాస్కర్ గౌడ్ కోరారు.

# ప్రాథమిక పాఠశాలలో ప్యూరిఫైడ్ మిషన్ బహుకరణ

**తిరుమలగిరి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీలో 13వ వార్డు ప్రాథమిక పాఠశాలలో పిల్లలు తాగడానికి వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో బహుకరించారు బుధవారం నాడు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మేకల సతీష్ రెడ్డి ఓపెనింగ్ చేశారు పిల్లలు మంచినీళ్లు తాగడానికి ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు జనసేన పార్టీ ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి స్వచ్ఛందంగా ముందుంటుందని ఆయన అన్నారు రాజకీయాలకు సంబంధం లేకుండా స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్ నాగమ్మ జనసేన పార్టీ నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్



గిలకత్తుల వెంకన్న గౌడ్ గంట లక్ష్మణ్ ఘంటా సాల్మన్ సుధాకర్ సంపత్ ఉదయ్ నరేందర్ వరుణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులకు ఘన సన్మానం

**.మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాద్గార్ పల్లిలో ఇటీవల గ్రూప్ 1లో నియామకమైన ఆఫీసర్లను గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించినట్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాలునాయక్ తెలిపారు.గ్రూప్1 అధికారులుఫీల్డ్ విజిట్ లో భాగంగా యాద్గార్ పల్లి గ్రామాన్ని నలుగురు ట్రైని డిఎస్పీలు, ఒక మున్సిపల్ కమిషనర్, ఒక కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ ఆరుగురు రెండు రోజులు సందర్శించారు.గ్రామంలో ప్రతి శాఖల వారీగా పేదవారికి అందాల్సిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ



కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ రమేష్, గ్రామ కార్యదర్శి విజయ్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ధూపదీప నైవేద్య అర్చక జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

భువనగిరి పట్టణ కేంద్రంలోని పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో బుధవారం రూప దీప నైవేద్య అర్చక యాదాద్రి భువనగిరి జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరికీర్తి అమరేశ్వర శర్మ ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా జోషి పవన్ కుమార్ శర్మ, ఉపాధ్యక్షులుగా కొల్లావరుల శ్రీనివాస్ శర్మ, శంకు భద్రప్ప, ప్రధాన కార్యదర్శిగా నిమ్మల అమలేశ్వర్, కార్యదర్శిగా వల్లంబట్ల శ్రీనివాస శర్మ, కోశాధికారిగా మూటకొండూరు కార్తీక్ శర్మ, సహాయ కార్యదర్శిగా పసునూరి



నిత్యానందం, ప్రచార కార్యదర్శిగా మంచోజు చంద్రశేఖరచార్యులు, కార్యవర్గ సభ్యులుగా మోత్కూరు ప్రదీప్ శర్మ, నేరెళ్లపల్లి హరిబాబు శర్మ, కొల్హాపూర్ మహేందర్ శర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు నారాయణ మణికంఠ శర్మ,ఇంకో పవన్ శర్మ, చలివేదుల రాజేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు

# గంధమల్ల రిజర్వాయర్ భూసేకరణ రైతులకు రూ.22.80 కోట్ల పరిహారం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో అత్యంత ప్రాధాన్యత కలిగిన గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ నష్టపరిహారం అందజేసింది. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి భూసేకరణలో భాగంగా భూములు ఇచ్చిన రైతులకు చెక్కులను పంపిణీ చేశారు.మొత్తం 412 మంది రైతులకు చెందిన 87 ఎకరాల భూములకు ఎకరానికి రూ.24 లక్షల 50 వేల చొప్పున రూ.22 కోట్ల 80 లక్షల 58 వేల పరిహారం చెక్కులను అందజేశారు. గంధమల్ల బండ్ నిర్మాణానికి అవసరమైన భూముల సేకరణలో భాగంగా ఈ పరిహారం చెల్లించబడింది.ఈ సందర్భంగా విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం జిల్లాలో వ్యవసాయ రంగానికి కీలక మలుపు తీసుకురానుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఎనిమిది మండలాల్లో సుమారు 50 వేల ఎకరాలకు స్థిరమైన సాగునీటి వనరు అందుతుందని పేర్కొన్నారు. దీంతో వర్షాధార వ్యవసాయం తగ్గి, పంటల దిగుబడి పెరిగే అవకాశాలు ఉన్నాయని వివరించారు.భూములు ఇచ్చిన రైతుల త్యాగం వల్ల వేలాది మంది రైతులకు లాభం చేకూరుతుందని, ప్రభుత్వం వారి ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. భూములు కోల్పోయిన రైతుల



కుటుంబాలకు ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించడంతో పాటు పునరావాస చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం కోసం భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి రైతులకు తగిన నష్టపరిహారం అందజేస్తున్నామని తెలిపారు. రైతులకు సరైన విలువ చెల్లించడం ద్వారా వారి ఆర్థిక భద్రతను ప్రభుత్వం నిర్ధారించిందన్నారు.రిజర్వాయర్ నిర్మాణం పూర్తయిన తర్వాత జిల్లాలో సాగునీటి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం ఉందని చెప్పారు. దీని వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్, ఈఈ రఘునాథ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, తుర్కపల్లి ఎమ్మార్వో జలకుమారి, ఇతర రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ లు బుధవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కీర్తి రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేస్తూ పేద ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పథకాలను అందజేయాలని కోరారు.



# ఉచిత వైద్య శిబిరాలనువినియోగించుకోవాలి

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 18(ప్రభాతవార్త):**



గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న కోరారు. రామన్నగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉషోదయ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు మర్రి లతీఫ్, గంట రవి, తవిటి సైదులు, శారద నాగరాజు, ముదావత్ తనేష్, స్రవంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సన్మానించిన బీసీ నేతలు

**వలిగొండ ఫిబ్రవరి 18 ప్రభాత వార్త**



:మున్సిపల్ ఎన్నికల్లో బీసీ వర్గాలకు ప్రాధాన్యత కల్పించి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతగా, బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.బీసీ వర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా బీసీలకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వర్గాల అభివృద్ధే తన లక్ష్యమని, బీసీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

**.మోత్కూర్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త;**



గ్రామ పంచాయతీలలో ఎన్నికైన వార్డు సభ్యులు తమ బాధ్యతలను గుర్తించి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఎంపీడీవో బాలాజీ, ఎంపీ ఓ జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు రెండవ రోజు శిక్షణ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలపై రిసోర్స్ పర్సన్లు ఎం.ఏ. అబ్దుల్ ఖాదిర్, ఎస్.కె. హుస్సేన్, వి. సైదిరెడ్డి వివిధ అంశాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.. ప్రతి వార్డు సభ్యుడు తమ వార్డులో లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులు, బాధ్యతల గురించి కూడా వివరించారు. కార్యదర్శి, ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం ఎలా ఉండాలి, రికార్డుల నిర్వహణ, మీటింగ్ల నిర్వహణ, ప్రభుత్వ ఉత్తర్వుల అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మిగిలిన మూడు రోజులు కూడా వివిధ అంశాలపై శిక్షణ కొనసాగుతుందని, అధికారులు తెలిపారు.

# ఈ నెల 28వరకు పన్నుల వసూళ్లు పూర్తి చేయండి..

మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్





**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇంటిపన్ను, నల్లపన్ను వసూళ్ల వేగవంతం చేయాలని, ఈ నెల 28వరకు పన్నుల వసూళ్ల నూటికి నూరు పూర్తికావాలని కమీషనర్ మహ్మద్ అయాజ్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కార్యలయంలో మున్సిపల్ అధికారులకు, సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ గతంలో జమ్మికుంట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో మొదటిస్థానంలో నిలిచిందని, ఈ సంవత్సరం ఈ నెల 28వరకు పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు జమ్మికుంట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో మొదటి నుండి 5వస్థానంలో నిలిచిందని, ఈ నెల 28వరకు కష్టపడితే పన్నుల వసూళ్ల పూర్తి చేయవచ్చాన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మూడు కోట్ల ఇంటి పన్నులు వసూలు చేసి, మూడు కోట్ల నిధులు సాదించామని, ఈ ఆర్థిక సంవత్సరం నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేసి మరికొన్ని నిధులు సమకూర్చుకోవాలన్నారు. గతంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది సహాకారంతో పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచామని ఆయన అన్నారు. పన్నుల వసూళ్లలో సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పన్నుల వసూళ్లలో మొదటి వార్డు ఆఫీసర్ నూటికి నూరు శాతం పూర్తి చేసినందున ఆయనను కమీషనర్ మహ్మద్ అయాజ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఎఈ వికాస్, జెఏవో రాజశేఖర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్‌కుమార్, దీపిక, రెవెన్యూ అధికారి భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్‌లతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని లీడ్ క్యాంప్ భూములు అన్యక్రాంతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలి

ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త.



ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో లీడ్ క్యాంప్ భూములను అన్యాక్రాంతము కాకుండా రాష్ట్ర ప్రభుత్వము చొరవ తీసుకొని అట్టి భూములను లీజుకు కేటాయించకుండా మాదిగ చర్మకార వృత్తుల వారిని ఆదుకోవాలని లిళిశిళీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరేళ్ల రమేష్ మాదిగ అన్నారు ఈరోజు ఆత్మకూరు మండల కేంద్రంలో సమావేశంలో ఎమ్మార్పీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ లో అంబేద్కర్ అభయ హస్తమును వెంటనే అమలు చేస్తూ మాదిగ మాదిగ ఉపకులాల ను ఆదుకోవాలని మరియు ఎస్సీ కార్పొరేషన్కు 12 వేల కోట్ల రూపాయలు నిధులు అమలు చేస్తూ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్ల శ్రీనివాస్ మాదిగ గార్ల ఆధ్వర్యంలో ఆత్మకూర్ ()ి మండల నూతన లిళిశిళీ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షునిగా వస్తుపుల ఎల్లయ్య ఉపధ్యక్షులు కొంగరి రామచంద్రయ్య కదిరి దశరథ కుమ్మరి కుంట్ల ఆగయ్య ప్రధాన కార్యదర్శి బోట్ల అనిల్ కుమార్ సహాయ కార్యదర్శి కూరెళ్ళ మత్స్యగిరి మాదిగ యువసేన మండల అధ్యక్షునిగా ఉప్పల నరసయ్య మాదిగ మహిళ జిల్లా కన్వీనర్ పోలేపాక సుశీల గారు బొడ్డు నరసయ్య మేడి చంద్రయ్య గారి నీ ఎన్నుకోవడం జరిగింది.

# యువత క్రీడలలో పాల్గొని దేశానికి పేరు తీసుకురావాలి

-- ఎస్ఐ మధు



**కమలాపూర్, ప్రభాత వార్త:** యువత క్రీడలలో పాల్గొని దేశానికి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఎస్ఐ మధు సూచించారు. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గాజుల రమేష్ (చిన్న) స్పాన్సర్స్ తో నిర్వహిస్తున్న జిపిఎల్ టోర్నమెంట్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, స్థానిక ఎస్ఐ మధు హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని, క్రీడలలో పాల్గొనడం ద్వారా యువత డ్రగ్స్ నుండి దూరంగా ఉండగలరని పేర్కొన్నారు. డ్రగ్స్ వద్దు - గ్రౌండ్ ముద్దు అనే కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నిర్మూలనకు మద్దతుగా ఈ టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందించదగ్గ విషయమని తెలుపుతూ యువత మత్తు పదార్థాల విషయంలో పెడదారి పట్టకుండా క్రీడలలో పాల్గొని దేశానికి, కన్న తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఎస్ఐ మధు మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని, క్రీడలలో పాల్గొని దేశానికి, సమాజానికి ఉపయోగపడాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనకు పోలీస్ శాఖ తమ వంతు కృషి చేస్తుందని, యువత కూడా డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండపు చరన్ పటేల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్, రాజగొల్ల రాజు, అనిల్, వెంగళ శివానందం పాల్గొన్నారు.

# యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

మోత్కూర్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త;



బుజిలాపురం గ్రామంలో బుధవారం యాదవ సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా గ్రామంలోని యాదవులు సంఘం సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. యాదవ్ సంఘం అధ్యక్షులుగా మాంద్ర సత్తయ్య, ఉపాధ్యక్షులుగా దయ్యాల బీరయ్య, కోశాధికారిగా మాంద్ర మల్లయ్య ఎన్నికయ్యారు. ఈ ముగ్గురు అభ్యర్థులను గొల్ల కురుమల సంఘం సొసైటీ తరపున ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన అధ్యక్షుడు మాంద్ర సత్తయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, యాదవ సోదరుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామంలోని యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ వల్ల నేల ఆరోగ్యంగా ఉంటుంది..

ప్రాజెక్టు కో ఆర్డినేటర్

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** రైతులు సారవంతమైన పంట పండిం చాలని నేలను, పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారని ప్రకృతి వ్యవసాయ వల్ల నేల ఆరోగ్యంగా, పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 20లీటర్ల అగ్ని అస్త్రం తయారు చేసి దాని ఉపయోగాలను రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను రైతులకు క్లుప్తంగా వివరించారు. ప్రకృతి వ్యవసాయంలోని పద్ధతులను వివరించి, రైతులు ప్రకృతి వ్యవసాయ చేయడానికి ఆసక్తి చేపాలని దాని వల్ల నేల ఆరోగ్యంగా, పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని, రైతులకు పెట్టుబడి తగ్గుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్ట్ కో ఆర్డినేటర్ దాట్ల రమాదేవితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# గౌడ సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం

మోత్కూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఇటీవల విజయం సాధించిన గౌడ సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్లను కంఠమహేశ్వర స్వామి కమిటీ ఆధ్వర్యంలో ఆలయం వద్ద ఘనంగా సన్మానించారు. గనగాని శైలజ, నర్సయ్య గౌడ్, బీసు శ్రీకాంత్ గౌడ్, కారుపోతుల వెంకన్న గౌడ్లను ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బత్తిని శ్రీనివాస్, బుర్ర కృష్ణ, లోడే యాదయ్య, సూధగాని యాదగిరి గౌడ్, చాపల అంజయ్య, బైరగోని ఉపేందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గనగాని చంద్రయ్య, బుర్ర లచ్చయ్య, బుర్ర శ్యాం ప్రసాద్, బుర్ర యాదయ్య, లోడే రాజు, బుర్ర నర్సయ్య, బోయిని లచ్చయ్య, బుర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా బిక్షపతి

ఆత్మకూర్ యం ఫిబ్రవరి 18 ప్రభాత వార్త.

ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమా వేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో బిజెపి మండల జనరల్ సెక్రటరీగా నాతి బిక్షపతిని నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కార్యదర్శులు మేడి సాగర్ గజ్జెల్లి మధు మండల కోశాధికారి బూడిది నరసింహ భూత అధ్యక్షులు యాస వెంకట్ రెడ్డి లోడి వెంకటయ్య బిజెపి నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి పరకాల రాంబాబు బబ్బురి శివలింగం బీజేవైఎం మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పైళ్ళ ప్రశాంత్ లోడి మహేష్ బీజేవైఎం నాయకులు బండారు సాయి బొజ్జ పవన్ వనం మధు తదితరులు పాల్గొన్నారు

